ఈనాడు
మహబూబాబాద్

శుక్రవారం 11 ఆగస్టు 2017 | 16 పేజీలు



ప్రాంతీయ ఆసుపత్రిలో రక్త పరీక్ష కోసం వచ్చిన మహిళలు



పోరాట యోధులను స్మరించుకుందాం!

వివరాలు.. 7లో

ముంచుకొస్తున్న
ముప్పు!

- జిల్లాలో రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులు
- ప్రాంతీయ ఆసుపత్రిలో జరిపిన పరీక్షల్లో వెల్లడి..

మహబూబాబాద్

మహబూబాబాద్ మండలానికి చెందిన ఓ సర్పంచి తన భార్యను ప్రసవం కోసం ఇటీవల ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకొచ్చారు. అన్ని పరీక్షలు చేసిన వైద్యులు రక్తహీనతతో బాధపడుతుందని చెప్పారు. ప్రసవ సమయంలో ఎలాంటి అపాయం జరగకుండా తక్షణమే రక్తం తెచ్చుకోవాలని సూచించారు. వెంటనే ఆ ప్రజాప్రతినిధి ఖమ్మం నుంచి రుధిరాన్ని తెప్పించి ఇచ్చారు. అనంతరం ప్రసవం చేశారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు. ఈ ఒక్క మహిళే కాదు. . జిల్లాలో చాలా మంది ఇదే సమస్యతో బాధపడుతున్నారు.

భయపెడుతున్న గణాంకాలు..

జిల్లా కేంద్రంలోని ఏరియా దవాఖానాకు ప్రసవం కోసం వచ్చే గర్భిణుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. వీరికి వైద్యులు రక్తపరీక్షలు నిర్వహించినప్పుడు అత్యధిక మంది రక్తహీనత సమస్యతో బాధపడుతున్నట్లు తేలుతోంది. గత నెలలో 209 మంది గర్భిణులకు రక్త పరీక్షలు చేయగా.. 123 మందికి హిమోగ్లోబిన్ శాతం 12 కన్నా తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. ఇలాంటి వారికి ప్రసవ సమయంలో ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. తక్షణమే సరైన చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్నట్లేనని పేర్కొంటున్నారు.

పోషకాహార లోపంతోనే.. .

రక్తహీనతకు ప్రధాన కారణం మహిళలు సరైన పోషకాహారాన్ని తీసుకోకపోవడమేనని వైద్యులు అంటున్నారు. ఆహారం విషయంలో **(మిగతా 2లో)**



ప్చ్...
డిగ్రీ విద్య!

న్యూస్‌టుడే, కేయూ క్యాంపస్

- ఏటికేడు తగ్గుతున్న ప్రవేశాలు
- ఈసారి మరీ అధ్వానం

డిగ్రీ విద్యపై విద్యార్థులు పెదవి విరుస్తున్నారా... ఉద్యోగ అవకాశాలు ఉండవని అనుకుంటున్నారా... పాత కోర్సులపై అనాసక్తి ప్రదర్శిస్తున్నారా... ఏటా తగ్గుతున్న ప్రవేశాలు అవుననే అంటున్నాయి. ఈసారి కేయూ పరిధిలోని 292 కళాశాలల్లో 1,25,137 సీట్లు అందుబాటులో ఉన్నాయి. మొదటి, రెండో దఫా ప్రవేశాలు ముగిసే సరికి 41203 మంది విద్యార్థులు కళాశాలల్లో చేరారు. ప్రస్తుతం మూడో విడత ప్రక్రియ కొనసాగుతోంది. 17885 మందికి సీట్లు కేటాయించారు. ఇందులో రెండు వేల మంది వరకు చేరే అవకాశాలు ఉన్నాయని విద్యా సంస్థల నిర్వాహకులు అంటున్నారు.

తరగతులు ప్రారంభమైనా..: డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులు చేరకపోవడంతో పలు కళాశాలల యాజమాన్యాలు రాష్ట్ర ఉన్నత విద్యా మండలిని కలిసి గడువు పెంచాలని కోరాయి. ఫలితంగా మూడో దఫా ప్రవేశాలకు అవకాశం కల్పించడంతో ఇంకా ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతోంది. ఆఖరు దఫా సీట్లు లభించిన వారు ఈనెల 19వ తేదీలోగా ప్రవేశాలు పొందనున్నారు. గత నెల 3 నుంచే తరగతులు మొదలయ్యాయి. ఒక వైపు బోధన కొనసాగుతున్నా ఇంకా ప్రవేశాలు జరుగుతున్నాయి. సెమిస్టర్ విధానం అమలవుతున్న నేపథ్యంలో చివరన చేరే వారికి 45 రోజుల బోధన అందదు.

26 కళాశాలల్లో సున్నా ప్రవేశాలు: ఆన్‌లైన్ ద్వారా ప్రవేశాల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి డిగ్రీ కళాశాల్లో భారీగా సీట్లు మిగిలిపోతున్నాయి. ఈసారీ అదే కథ పునరావృతం కానుంది. తుది దఫా ప్రవేశాల **(మిగతా 2లో)**



కేయూ పరిధిలో డిగ్రీ ప్రవేశాల తీరిలా..

సంవత్సరం	2014- 15	2015- 16	2016- 17	2017-18
కళాశాలలు	325	315	304	292
భర్తీ అయిన సీట్లు	85000	70000	47,000	41203 (ఇప్పటి వరకు)

స్వచ్ఛతకు చెరువగా

వివరాలు 7లో...

తల్లి మందలించిందని కూతురు ఆత్మహత్య

న్యూడెమోక్రసీ దళసభ్యుడి లొంగుబాటు

వివరాలు 10లో...



విచారణ పూర్తి కాకుండానే..
పదోన్నతికి పావులు!

విద్యాశాఖలో ఓ అధికారి నిర్వాకం

ఈనాడు, వరంగల్

ఆయన ఓ జిల్లాలో విద్యా శాఖలో అధికారి. ఇప్పటికే ఎన్నో ఆరోపణలు, ఫిర్యాదులు ఉన్నాయి. తాజాగా పదోన్నతి కోసం పావులు కదుపుతున్నారు. రేపో మాపో రావడం ఖాయమని తెలుస్తోంది. సదరు అధికారిపై చాలా ఏళ్లుగా విచారణ పెండింగ్‌లో ఉంది. లోతైన విచారణ జరపకుండా, క్లీన్ చిట్ ఇవ్వకుండా పదోన్నతి ఎలా ఇస్తారంటూ ఉపాధ్యాయ సంఘాల నేతలు భగ్గుమంటున్నారు.

వెల్లువెత్తిన ఆరోపణలు

ఈ అధికారి గతంలో ఉత్తర తెలంగాణలోని ఓ జిల్లాలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో పలు అవకతవకలకు పాల్పడ్డట్టు పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తాయి. అధికారాలను దుర్వినియోగం చేశారని, నిబంధనలకు విరుద్ధంగా పనులు చక్కబెట్టారని అప్పట్లో దుమారం రేగింది. ఈయనపై సమగ్ర విచారణ జరపాలని రెండేళ్ల క్రితమే ఓ సంఘానికి చెందిన ప్రధానోపాధ్యాయుడు విద్యాశాఖకు ఫిర్యాదు చేశారు. సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశించారు. అయినా అధికారులు ముందుకు కదల్లేదు. ఎలాంటి విచారణ చేపట్టలేదు. విసుగు చెందిన ఫిర్యాదుదారుడు మళ్లీ సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం విచారణ ఏమైందంటూ పాఠశాల విద్యాశాఖను ప్రశ్నించింది. అయినప్పటికీ ఫలితం శూన్యం. ఫిర్యాదు **(మిగతా 2లో)**



వ్యాధులను దరిచేరనీయొద్దు!

నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం కురవిలోని గిరిజన ఏకలవ్య గురుకుల పాఠశాలలో విద్యార్థినికి మాత్ర వేస్తున్న కలెక్టర్ ప్రీతీమీన.

వివరాలు.. 7లో

డీసీసీబీ బ్రాంచి మేనేజర్ సస్పెన్షన్

ఈనాడు కథనాలకు స్పందన

వివరాలు 3లో...

మార్కెట్ ధరలు

వరంగల్ మార్కెట్, న్యూస్‌టుడే: వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో గురువారం వివిధ సరకులకు లభించిన గరిష్ఠ, కనిష్ఠ ధరలు(క్వింటాల్‌కు) రూపాయల్లో ఇలా ఉన్నాయి. మక్కలు: 1580-1565, జనుములు: 3089-3089, పల్లికాయ: 4750-2000, కొత్త కందులు: 3913-3560, పెసర్లు: 3625-3625, నువ్వులు: 5321-4455, పత్తి: 5170-4850, పసుపు కాడి: 7500-6500, గోల:7100-6200, మిర్చి తేజ: 4800-2000, వండర్‌హాట్: 2000-1100, తాలు: 1000-500

కేసముద్రం, న్యూస్‌టుడే: మార్కెట్‌లో గురువారం వివిధ సరకులకు లభించిన గరష్ఠ, కనిష్ఠ ధరలు(క్వింటాల్‌కు) రూపాయల్లో ఇలా ఉన్నాయి.. సాంబమసూరి(పా) 2371 - 2050, వెయ్యిపది 1419 -1000, ఆర్ఎన్ఆర్ 1922- 1600, బీపీటీ 1680- 1500, మొక్కజొన్నలు 1310, 1217, పెసర్లు 3000-2700, కందులు 3580-3050, పత్తి 5045- 4000, పసుపు(కా) 7360- 7050, పసుపు(గో) 7301- 7000.

ఇసుకను అక్రమంగా తరలిస్తున్న 13 ట్రాక్టర్ల పట్టివేత


అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న ఎస్సై దీపక్

లోహిత (సంగెం), న్యూస్‌టుడే: ఇసుకను అక్రమంగా తలిస్తున్న 13 ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై దీపక్ తెలిపారు. గురువారం ఉదయం వర్ధన్నపేట ఆకేరు వాగు నుంచి లోహిత గ్రామం మీదుగా వివిధ గ్రామాలకు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వీటిని అడ్డుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. నిందితులను స్థానిక తహసీల్దార్ సత్యనారాయణ ముందు హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు.

ప్చ్...డిగ్రీ విద్య!

(మొదటిపేజీ తరువాయి)

వరకు కేయూలో పరిధిలోని 26 కళాశాలల్లో ఒక్క విద్యార్థీ ప్రవేశం పొందలేదు. అంటే మరో రెండేళ్లలో ఈ విద్యాలయాల మనుగడ ప్రశ్నార్థకంగా మారనుంది. కేయూ పరిధిలోని మూడు ఉమ్మడి జిల్లాల్లో సుమారుగా 80 వేల మంది ఇంటర్ విద్యార్థులు ఉత్తీర్ణులవుతున్నా.. వారిలో అధిక శాతం మంది ఇంజినీరింగ్ విద్యవైపు చూస్తున్నారు. దీనివల్ల డిగ్రీ కళాశాలలు వెలవెలబోతున్నాయి.

కొత్త కోర్సుల రూపకల్పన ముఖ్యం

– ఆచార్య టి.రమేష్ కేయూ అకడమిక్ అఫైర్స్ డీన్, సమాజ శాస్త్రం సీనియర్ ఆచార్యుడు



డిగ్రీలో ఏళ్లు గడుస్తున్నా పాతకోర్సులే ఉన్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త కోర్సుల రూపకల్పన అవసరం. డిగ్రీ కళాశాలలను పరిశ్రమలకు అనుసంధానం చేయాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అధికంగా ఉండే కోర్సులను ప్రవేశపెట్టాలి.

విద్యార్థుల్లో భరోసా కల్పించాలి

– ఆచార్య వడ్డే రవీందర్ కెమిస్ట్రీ సీనియర్ ఆచార్యులు, కేయూ ప్రవేశాల సంచాలకుడు



డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగాలపై బెంగ పట్టుకొంది. సైన్స్, కామర్స్‌లలో కొంత అవకాశం ఉన్నా ఇతర కోర్సుల్లో పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయి. పరిశ్రమల్లో, పరిశోధనా సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తాయనే భరోసా కల్పించాలి. డిగ్రీ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. పట్టభద్రుల సంఖ్యకు వీలుగా ఉద్యోగాలు కల్పించకపోవడంతో వారు నిరాశలో ఉంటున్నారు. ఫలితంగా డిగ్రీ విద్యపై ఆసక్తిని చూపడంలేదు. సైన్స్, ఆర్ట్స్, కామర్స్, ఐటీ, కంప్యూటర్స్, కమ్యూనికేషన్స్, ఆంగ్లం తదితర సబ్జెక్టులలో కాంబినేషన్‌లో కోర్సులకు రూపకల్పన చేయాలి.

అధ్యాపకుల కొరతను తీర్చాలి

– డాక్టర్ ఏ.సంజీవయ్య, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉంది. ముఖ్యంగా ప్రభుత్వ విద్యాలయాల్లో రెగ్యులర్ అధ్యాపకులు తక్కువగా ఉన్నారు. ఈ సమస్యకు తోడుగా మౌలిక వసతుల కొరత పట్టి పీడిస్తోంది. అంతేకాకుండా ఆన్‌లైన్ విధానం వల్ల కూడా ప్రవేశాలు తగ్గుతున్నాయి. ఇంజినీరింగ్ కళాశాలల్లో సీట్లు సులభంగా లభించడం, ఫీజు రీఎంబర్స్‌మెంట్ విధానం వల్ల ఇంటర్‌లో ఉత్తీర్ణులైన వారు అధికంగా అటు వైపు మొగ్గుచూపుతున్నారు.

విచారణ పూర్తి కాకుండానే..

పదోన్నతికి పావులు!

(మొదటిపేజీ తరువాయి)

దారుడు 2016లో లోకాయుక్తను ఆశ్రయించారు. లోకాయుక్త పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు విచారణ జరిపి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించింది.

పదోన్నతికి చక్రం తిప్పుతూ..: త్వరలో పదోన్నతి పొందడానికి చక్రం తిప్పుతున్నట్టు సమాచారం. ఇందుకోసం ఓ ప్రజాప్రతినిధి ద్వారా పైరవీ చేస్తూ తనకు అనుకూలమైన చోట పోస్టింగు కోసం ప్రయత్నిస్తున్నారు. ఈయనకు పదోన్నతి కల్పిస్తే విద్యాశాఖలో అవినీతి మరింత పెచ్చుమీరిపోతుందని పలు ఉపాధ్యా సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

వచే నెల 9న జాతీయ లోక్‌అదాలత్

జిల్లా ప్రధానన్యాయమూర్తి తిరుమలాదేవి


మాట్లాడుతున్న న్యాయమూర్తి తిరుమలాదేవి

వరంగల్ న్యాయవిభాగం, న్యూస్‌టుడే: వచ్చే నెల 9న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్టు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఛైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి తిరుమలాదేవి తెలిపారు. గురువారం జిల్లా కోర్టులో న్యాయసేవా సంస్థ కార్యదర్శి అన్నిరోజ్ క్రిష్టయాన్‌తో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు. జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, రాష్ట్ర న్యాయసేవా సంస్థ ఆదేశానుసారం వచ్చే నెల 9న జిల్లా కోర్టు సహా తాలుకా కోర్టుల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. కేసుల పరిష్కారం కోసం చాలా బెంచ్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి బెంచ్‌కు ఒక న్యాయమూర్తి ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరిస్తారని చెప్పారు. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందన్నారు. గత నెలలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో 2,108 కేసులు పరిష్కరించామన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని ఆమె కోరారు.

మత్స్య వృత్తిని సంరక్షించుకోవాలి



మాట్లాడుతున్న మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర నేత కుమారస్వామి

వడ్డేపల్లి, న్యూస్‌టుడే: చేప పిల్లల పంపిణీ పథకంలో మత్స్యకారులకంటే గుత్తేదార్లు, దళారులకు లబ్ధి చేకూరేలా ఉందని, అలాంటి వారి నుంచి మత్స్య వృత్తిని సంరక్షించుకోవాలని తెలంగాణ మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొట్టుక కుమారస్వామి పిలుపునిచ్చారు. గురువారం వడ్డేపల్లిలోని పల్లా రవీందర్‌రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో కుమారస్వామి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేప పిల్లల పంపిణీ పథకం ఆచరణలో విఫలమైందన్నారు. 40 శాతం చేపల సీడ్ మాత్రమే చెరువుల్లో వదిలి అధికారులను ప్రసన్నం చేసుకొని మంజూరైన మొత్తం చేప పిల్లలకు గుత్తేదారులు బిల్లులు చేసుకున్నారని ఆరోపించారు. మత్స్య సహకార సంఘాలకు కేటాయించిన చేపలను దళారులకు అవకాశం ఇవ్వకుండా వారే వినియోగించుకోవాలని సూచించారు. వారు ఉత్పత్తి చేసిన చేపలకు వ్యవసాయ మార్కెట్‌ల తరహాలో చేపల మార్కెట్ ఏర్పాటు చేయాలని కోరారు. చేపలకు మద్దతు ధర ప్రకటించాలని కోరారు. చేనేత, గీత కార్మికుల తరహాలో 50 ఏళ్లు దాటిన మత్స్యకారులకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేపలు అమ్ముకోవడమే వృత్తిగా ఎంచుకొని జీవనం సాగిస్తున్న మత్స్యకారుల కుటుంబాలకు మార్కెటింగ్ చేసుకోవడానికి వీలుగా షెడ్లు నిర్మించాలని కోరారు. ఈ సమావేశంలో మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లల్లెల బాలకృష్ణ, దామెరరాజన్న, ఆర్షబోయిన రవి, పెండ్యాల సదయ్య, వెంకటయ్య, రవి, నాగరాజు, కుమారస్వామి, రవీందర్, జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిట్‌లో మొక్కలు నాటిన ఎన్‌సీసీ అధికారులు

నిట్‌క్యాంపస్, న్యూస్‌టుడే: పదో తెలంగాణ ఎన్‌సీసీ బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ శలబ్‌త్రిపాఠి ఆధ్వర్యంలో గురువారం నిట్‌క్యాంపస్‌లో హరితహారంలో భాగంగా ఎన్‌సీసీ కమాండర్లు, కెడెట్లు మొక్కలు నాటారు. వరంగల్, ఖమ్మం జిల్లాకు చెందిన రేంజ్ గ్రూపు కమాండర్లు పాల్గొన్నారు. మొక్కలను నాటి పర్యావరణాన్ని, మానవాళి మనుగడను కాపాడుకోవాలన్నారు. ఎన్‌సీసీ కెడెట్లు మొక్కలు నాటి అందరికి స్ఫూర్తిగా నిలవడం ఎంతో అభినందనీయమని నిట్ రిజిస్ట్రార్ ఆచార్య కె.లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పదో తెలంగాణ ఎన్‌సీసీ బెటాలియన్ ఏవో మేజర్ వి.శ్రీచరణ్, ఎన్‌సీసీ అధికారులు లెఫ్టినెంట్ డాక్టర్ ఎం.సదానందం, సుబేదార్ మేజర్ యశ్వంత్ సింగారే, ఆచార్య రమణారెడ్డి, సతీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



ఎన్ఐటీలో మొక్కలు నాటుతున్న అధికారులు

ముంచుకొస్తున్న ముప్పు!

(మొదటిపేజీ తరువాయి)

శ్రద్ధ చూపడం లేదంటున్నారు. కొందరు వేళాపాళా లేకుండా తింటారు. పోషక విలువలతో కూడిన ఆహారంపై అవగాహన ఉండదు. గర్భం దాల్చినా ఇదే వైఖరిని అనుసరిస్తున్నారు. ఫలితంగా రక్తహీనత సమస్యను ఎదుర్కొంటున్నారు. గర్భం దాల్చిన మహిళలు సుమారు 2400 కిలో క్యాలరీల వరకు ఆహారం తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలను తీసుకోవడంతో పాటు విటమిన్ బీ 12, విటమిన్ సీ సమపాళ్లలో అందే ఆహారాన్ని తినాలని అంటున్నారు. ఇవన్నీ తీసుకోవడానికి గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు ఆర్థిక వెసులుబాటు ఉండకపోవడమూ ఓ కారణం.

పర్యవేక్షణ ఏదీ? : పల్లెల్లో రోజూ గర్భిణులు, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలను వేసుకుంటున్నారా..లేదా..? అని సంబంధిత ఏఎన్ఎంలు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. వారిని ఎప్పటికప్పుడు కలుస్తూ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలి. పౌష్ఠికాహార విషయంలో అవగాహన కల్పించాలి. అప్పుడే రక్తహీనత సమస్య రాదు. కానీ ఏఎన్ఎంలు సక్రమంగా పర్యవేక్షించడం లేదు. ఆరోగ్య ఉపకేంద్రాల నుంచి అందించాల్సిన మాత్రలను ఇవ్వడం లేదు. ఈ అంశంపై వైద్యాధికారులు దృష్టిపెట్టాలి.

పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి

–డాక్టర్. బి.వెంకట్రాములు, ప్రాంతీయ ఆసుపత్రి గైనకాలజీ విభాగాధిపతి, మహబూబాబాద్

గర్భిణులలో చాలా మంది పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోకపోవడం ప్రధాన సమస్య. దీని వల్ల హిమోగ్లోబిన్ శాతం తగ్గిపోతోంది. ఇది పెరగడానికి ఐరన్, అధిక ప్రోటీన్లు కలిగిన ఆహారాన్ని తినాలి. ఆకుకూరలు, పప్పులు, గుడ్లు, పాలు లాంటివి ఎక్కువగా తీసుకోవాలి. ప్రభుత్వం అందిస్తున్న ఐరన్, ఫోలిక్‌యాసిడ్ మాత్రలను క్రమం తప్పకుండా వేసుకోవాలి.

ఉమ్మడి జిల్లాల్లో డిపోల సంఖ్య	బస్సుల సంఖ్య	కండక్టర్ల సంఖ్య	మహిళా కండక్టర్ల సంఖ్య	రోజువారి ప్రయాణికుల సంఖ్య
9	984	1855	250	10 లక్షలు

అర్ధరాత్రి వరకు విధులు..!

సతమతమవుతున్న మహిళా కండక్టర్లు

ఆర్టీసీ వరంగల్ రీజియన్‌లో పరిస్థితి ఇది



8 గంటలు చేయాల్సి ఉన్నా..

సాధారణంగా రోజుకు 8 గంటలు డ్యూటీ చేయాల్సి ఉండగా విధుల్లో భాగంగా ఓటీ(ఓవర్ టైం) విధులు చేయాల్సి వస్తుంది. రోజుకు 12, 13 గంటలు విధులు నిర్వహిస్తున్నారు. దానికి అధికారులు అదనపు వేతనం చెల్లిస్తున్నప్పటికీ మరుసటి రోజు అదే మార్గంలో విధులు వేయడంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. ఇలా ఓవర్‌టైం విధులు వేయకుండా డే టైమ్ విధులు వేయాలని మహిళా కండక్టర్లు కోరుతున్నారు.

జులైవాడ, న్యూస్‌టుడే: కార్యదక్షతకు మహిళలు పెట్టింది పేరు. ఇంటి పనులైనా, ఉద్యోగ బాధ్యతలైనా విజయవంతంగా ముగిస్తారనే పేరుంది. ఎంతటి శ్రమకైనా ఓర్చి బాధ్యతలను చక్కగా నిర్వర్తిస్తారు. ఉద్యోగాలు చేస్తున్న మహిళల గురించి ప్రత్యేకంగా చెప్పాలా.. ఇంట్లో ఎవరికి ఇబ్బంది రానీయకుండా ఇంటి పనులు చక్కబెట్టి కార్యాలయాలకు పరుగులు పెడుతుంటారు. విధులు ముగించుకొని క్షణం ఆలస్యం చేయకుండా ఇంటికి చేరుకుంటారు. ఇలాంటి సమయంలో వారికి విధుల్లో కాస్త వెసులుబాటు కల్పిస్తే విధులు మరింత చక్కగా నిర్వర్తిస్తారు. కానీ వరంగల్ ఆర్టీసీ రీజియన్‌లో పని చేస్తున్న మహిళా కండక్టర్లకు ఇబ్బందులు తప్పడంలేదు. అడుగడుగునా ఉన్న సమస్యలను ఎదుర్కొని వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతున్నా ఊపిరి సలపని ఇబ్బందులతో మహిళా కండక్టర్లను ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వారి సమస్యలపై కథనం.

కష్టాలు ఇలా....

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఆర్టీసీ బస్సులు వివిధ రూట్లలో ప్రయాణిస్తుంటాయి. ప్రగతి చక్రం నిరంతరంగా నడుస్తుంటుంది. ప్రజా రవాణాలో కీలకపాత్ర పోషించే ఆర్టీసీ బస్సుల్లో మహిళా కండక్టర్లు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వరంగల్ రీజియన్‌లోని తొమ్మిది డిపోల్లో 250 మంది మహిళలు కండక్టర్లు ఉన్నారు. కిక్కిరిసిన బస్సులు, రకరకాల ప్రయాణికుల మధ్య గంటల కొద్ది సమయం నిలబడి విధులు... సరిగా లేని రహదారుల్లో ఎప్పుడు ఆకస్మిక బ్రేకు వేస్తారో ఎవరికీ తెలియదు. అలాంటి కదిలే బస్సుల్లో తిరుగుతూ టిక్కెట్లు ఇచ్చే వారి పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచిస్తే.. కండక్టర్ విధులు నిర్వర్తించడం ఎంత కష్టమో తెలుస్తుంది. అయినప్పటికీ టిక్కెట్..టిక్కెట్ అంటూ ఆర్టీసీకి ఆదాయం తేవడంలో వారి పాత్ర గొప్పదే అని చెప్పవచ్చు.

ఇంటికి వెళ్దామంటే..

విధులు ముగించుకొని ఒక్కోసారి రాత్రి 11 గంటలకు డిపో బయటకు వచ్చి నిల్చొంటే పోకిరీల బెడద తప్పడంలేదు. అలా అని ఆటోలో ఇంటికి వెళ్దామనుకుంటే రాత్రి సమయంలో రూ.150 చెల్లించాల్సిన పరిస్థితి. అందరికీ ఆర్థిక పరిస్థితి అనుకూలించదు. దీనికోసం తమను తొందరగా విధులు ముగించేలా చూడాలని డిపోల్లో అధికారులను అడుగుతుంటే 'తప్పదమ్మా.. ఈ డ్యూటీలే ఇలాంటివి ఉద్యోగంలో చేరినప్పుడే ఇవన్నీ ఆలోచించాలని' చెబుతున్నారు. మగవారితో సమానంగా వేతనం ఇస్తున్నాం, వారితో సమానంగా విధులు నిర్వహించాల్సిందేనని కరాఖండిగా చెబుతున్నారు. తమ వినతిని ఏమాత్రం పరిశీలించడం లేదని వారు వాపోతున్నారు.

రాత్రి 11 దాటినా విధుల్లోనే....

విధుల్లో ఎక్కడా అలసత్వం లేదు. నయా పైసా వదలకుండా ప్రయాణికులందరికీ టిక్కెట్లు ఇచ్చి లెక్కలతో సహా ఆర్టీసీకి ఆదాయం అందిస్తున్నారు. అయితే తమకు విధులు కేటాయించేటప్పుడు కాస్త ఆలోచించాలని కోరుతున్నారు. అందరికీ అనుకూలమైన డ్యూటీలు వేయలేమని ఆర్టీసీ అధికారులు చెబుతున్నా సాధ్యమైనంత వరకు మహిళలకు ప్రాధాన్యమిచ్చి వారిని ఇంటికి త్వరగా పంపేలా చూడాలని వారు కోరుతున్నారు. రాత్రి 9 గంటలకల్లా విధులు ముగిసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కానీ ఆర్టీసీలో అలాంటి ఆలోచన చేయడంలేదని వారు వాపోతున్నారు. రాత్రి 10.30 నుంచి 11 గంటల వరకు బస్సు దిగే పరిస్థితి ఉండటంలేదని, అప్పుడు డ్యూటీలు ముగించుకొని డబ్బులు లెక్కలు చూపించి విధులు ముగించి ఇంటికి వెళ్లేసరికి రాత్రి 12 గంటలు దాటుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రీజియన్ పరిధిలోని అన్ని డిపోల్లో చాలా వరకు ఇలాంటి ఇబ్బందులే ఉన్నాయి.

విశ్రాంతి భవనమున్నా..



హన్మకొండలో..

డిపోల్లో మహిళలకు ప్రత్యేక గదులు కేటాయించినా దానిలో కనీస సౌకర్యాలు ఉండవు. గదులు శుభ్రంగా ఉండవు. మరుగుదొడ్ల పరిస్థితి ఇంకా దారుణం. ఫ్యాన్లు కూడా సరిగా పనిచేయవు. వాటిలో ఉండలేక విధులు ముగించుకొని ఇంటికి వెళ్లలేక వారి కష్టాలను పట్టించుకునే నాథుడే కరవయ్యారని ఆవేదన చెందుతున్నారు. మహిళల విధులకు ప్రత్యేక ఛార్టులు ఏర్పాటు చేయాలి. 50 ఏళ్లు దాటిన మహిళలను కూడా ఆర్డినరీ సర్వీసులలో పంపిస్తున్నారు. దాంతో వారికి ఆరోగ్యరీత్యా సమస్యలు ఎదురవుతున్నాయి. ఆడవారి నెలసరి సమస్యల దృష్ట్యా మూడు రోజులు సెలవులు ఇవ్వాలని ఉన్నప్పటికీ ఇవ్వడంలేదు. ఈ సమస్యను మహిళా సూపర్‌వైజర్లకు చెప్పుకుంటే వారు పెడచెవిన పెడుతున్నారు. అధికారులు సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని మహిళా కండక్టర్లు కోరుతున్నారు.

వారి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తాం

- తోట సూర్యకిరణ్, వరంగల్ రీజినల్ మేనేజర్



సాధ్యమైనంత వరకు వారి విధులు రాత్రి 9 గంటల వరకు ముగిసేలా చూస్తున్నాం. సీనియర్లు ఉన్న చోట జూనియర్లకు డ్యూటీలు వేయాల్సి వస్తుంది. నగరంలోని డిపోల్లోనే ఎక్కువమంది మహిళలు ఉండటంతో డ్యూటీల విషయంలో ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. వారికి సౌకర్యవంతమైన విధులు అప్పజెబుతూనే వారి నుంచి మరింత సేవలు అందుకోవాలనేదే ఆర్టీసీ లక్ష్యం. త్వరలోనే వారి సమస్యపై ఉన్నతాధికారులకు తెలియజేస్తాం.

డీసీసీబీ బ్రాంచి మేనేజర్ సస్పెన్షన్

- మరో ముగ్గురు అధికారులకు షోకాజ్ నోటీసులు
- మహబూబాబాద్ శాఖలో రూ.5.50 లక్షలు దుర్వినియోగం

వరంగల్ వ్యవసాయం, న్యూస్‌టుడే : ఉమ్మడి వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకుకు అనుబంధంగా నిర్వహిస్తున్న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని డీసీసీబీ బ్రాంచి మేనేజర్‌గా పని చేసిన రజితను అధికారులు సస్పెండ్ చేశారు. ఈ బ్యాంకులో పని చేసిన మరో ముగ్గురు అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈవో) అంజయ్య సస్పెండ్ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ అవినీతి బాగోతాన్ని నెల రోజుల క్రితం 'ఈనాడు' వెలుగులోకి తెచ్చింది. ఇప్పుడు సాక్ష్యాలతో అధికారులు దొరికారు. డిపాజిట్‌దారుల పేరుతో చెక్కులను రూపొందించి నిధులను దుర్వినియోగం చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఏడాదిన్నర కిందట జరిగిన ఈ అవినీతి బాగోతాన్ని ఆడిట్ అధికారులు గుర్తించారు. అప్పటి వరకు బ్యాంకులోని సొమ్ము తక్కువగా ఉన్నా జిల్లా కేంద్రంలోని అధికారులతోపాటు, మహబూబాబాద్ శాఖ అధికారులు సైతం తెలియదన్నట్లుగా వ్యవహరించారు. మూడు నెలల క్రితం బ్యాంకులో ఆడిట్ నిర్వహించగా రూ.లక్షల్లో నిధుల లోటు వచ్చింది. అనుమానం వచ్చిన ఆడిట్ అధికారులు విషయాన్ని డీసీసీబీ సీఈవో దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సీఈవో అంజయ్య మహబూబాబాద్ డీసీసీబీ శాఖలో జరిగిన అక్రమాలపై ముగ్గురు అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి విచారణకు ఆదేశించారు. నెల రోజులపాటు విచారణ సాగింది.

రూ.10 వేలు డిపాజిట్ చేస్తే రూ.1 లక్ష..: జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పదేళ్ల కిందట డిపాజిట్‌దారులను ఆకర్షించేందుకు కొత్త పథకాన్ని అమలులోకి తెచ్చింది. రూ.10 వేలు డీసీసీబీలో డిపాజిట్ చేస్తే పదేళ్లకు పదింతలు అంటే లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటించారు. ఆకర్షితులైన రైతులతోపాటు వివిధ వర్గాల వారు ఈ పథకంలో చేరారు. ఈ పథకం గడువు 2015 నవంబరులో ముగిసింది. మహబూబాబాద్ శాఖలో సుమారు యాభైమంది డిపాజిట్‌దారులకు రూ.లక్ష చొప్పున చెల్లించాల్సి ఉంది. 2016 జనవరి నుంచి డిపాజిట్‌దారులు బ్యాంకుకు వచ్చి తమ డబ్బులు ఇవ్వాలని బాండ్లు ఇచ్చారు. బ్యాంకు అధికారులు డిపాజిట్‌దారులకు లక్ష రూపాయల చొప్పున ఆన్‌లైన్‌లో వారి ఖాతాలో జమ చేసినట్లు తెలిసింది. ఇక్కడే అధికారులకు దురాలోచన వచ్చింది. ఆన్‌లైన్‌లో జమ చేసిన డిపాజిట్‌దారుని పేరిట లక్ష రూపాయల చొప్పున మళ్లీ చెక్కులను కూడా తయారు చేసినట్లు తెలిసింది. ఇలా కొందరు రైతుల పేరు మీద రెండు, మూడు చెక్కులను తయారు చేసినట్లు సమాచారం. డిపాజిట్‌దారులకు ఆన్‌లైన్‌లో రూ.లక్ష చొప్పున వారి ఖాతా వేయడంతో వారు మళ్లీ బ్యాంకు వైపు రాలేదు. ఆన్‌లైన్‌లో డబ్బులు వేసిన రైతుల పేర్ల మీద చెక్కులను తయారు చేసి రూ.లక్షల్లో అధికారులే డ్రా చేసుకున్నట్లు విచారణ అధికారులు గుర్తించారు. రికార్డులను పరిశీలించగా బ్యాంకులో బినామీ డిపాజిట్‌దారుల పేర్ల మీద అధికారులు రూ.5.50 లక్షలు డ్రా చేసుకొని దుర్వినియోగానికి పాల్పడినట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు. బాధ్యులైన బ్యాంకు మేనేజర్‌గా పనిచేసిన ఎన్.రజితను అధికారులు సస్పెండ్ చేశారు.

ఎవరెవరు ఎక్కడున్నారంటే..: మహబూబాబాద్ బ్యాంకులో విచారణ జరుగుతున్నందున మేనేజర్‌గా పని చేస్తున్న రజితను నెల రోజుల క్రితం నెక్కొండ డీసీసీబీ బ్రాంచికి మేనేజర్‌గా బదిలీ చేశారు. నిధుల దుర్వినియోగం జరిగిన సమయంలో మహబూబాబాద్ బ్యాంకు క్లర్క్‌లుగా పని చేసిన నిర్మల, శ్రీనివాస్‌రెడ్డి అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేసిన ఆఫ్రికలకు డీసీసీబీ సీఈవో అంజయ్య షోకాజ్ నోటీసులను జారీ చేశారు. ప్రస్తుతం ఆఫ్రిక పరకాల బ్రాంచీ మేనేజర్‌గా, నిర్మల నెక్కొండ బ్రాంచీ అసిస్టెంట్ మేనేజర్‌గా, శ్రీనివాస్‌రెడ్డి హన్మకొండ బ్రాంచీలో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. పలు రికార్డులు అందుబాటులో లేకుండా చేయడంతో విచారణ ముందుకు సాగడం లేదు. మహబూబాబాద్ బ్రాంచీలో సుమారు రూ.36 లక్షలు దుర్వినియోగమైనట్లు తెలుస్తోంది. విచారణ పూర్తయితే మరి కొందరు ఉద్యోగులపై వేటు పడే అవకాశం ఉంది.

పునరుజ్జీవం పథకంతో ప్రయోజనం లేదు

భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ రాజేశ్వర్‌రావు



మాట్లాడుతున్న రాజేశ్వర్‌రావు

రాంనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్సారెస్పీ పునరుజ్జీవం పథకం ద్వారా వరంగల్ రైతులకు, ప్రజలకు ఎలాంటి ప్రయోజనంలేదని భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ మేయర్ డాక్టర్ టి.రాజేశ్వర్‌రావు అన్నారు. గురువారం వరంగల్ అర్బన్ జిల్లా కేంద్రం రాంనగర్‌లోని మాజీ ఎమెల్యే మార్తినేని ధర్మారావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్సారెస్పీ ప్రాజెక్టు కింద ఉమ్మడి వరంగల్ జిల్లాలో 4.25 లక్షల వరకు ఆయకట్టు ఉందని, దీనికి నీరు కావాలంటే కంతనపల్లి ప్రాజెక్టును పూర్తి చేయాల్సి ఉందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కాళేశ్వరం నుంచి మేడిగడ్డ, ఎల్లంపల్లి, మిడ్‌మానేర్ తీసుకెళ్లి అక్కడి నుంచి రివర్స్ ఫ్లో ద్వారా వరంగల్‌కు తీసుకొచ్చి సాగునీరు అందిస్తామని రైతులను మభ్యపెడుతున్నారన్నారు. కంతనపల్లి నుంచి 100 కిలోమీటర్ల వరకు ఉన్న కాకతీయ కాలువలకు నీరు అందించే దిక్కు లేదని, సుమారు 400 కిలోమీటర్ల నుంచి వరంగల్‌కు నీరు వస్తుందంటే ఎలా నమ్మాలన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని తెరాస నాయకులు రైతులకు మాయమాటలు చెప్పి పోచంపాడుకు తీసుకెళ్లారన్నారు. తుపాలగూడెం వద్ద తలపెట్టిన బ్యారేజీ వద్ద ఎస్సారెస్పీ ఆయకట్టు ప్రత్యేకమైన పద్ధతి ద్వారా ఏర్పాటు చేసి 50 టీఎంసీల నీటిని పంపింగ్ చేసి ఆయకట్టును పరిరక్షించాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నుంచి పలు పథకాల కోసం నిధులు వస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వారు చేసిన పనుల మాదిరిగానే ప్రజలకు వివరిస్తున్నారని ఆరోపించారు. విలేకరుల సమావేశంలో భాజపా నాయకులు వన్నాల శ్రీరాముల, మాందాడి సత్యనారాయణరెడ్డి, వంగాల సమ్మిరెడి, గంధ్రాతి యాదగిరి, రావుల కిషన్, మిద్దెల బాబు, బింగి శ్రీనివాస్, దొంతుల వాసుదేవరెడ్డి, ప్రభాకర్ సుదర్శన్, సారంగపాణి, రాజేంద్రప్రసాద్, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

మహబూబాబాద్

నేడు విద్యా సంస్థల బంద్

మహబూబాబాద్, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ విద్యార్థి సమాఖ్య జాతీయ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మహబూబాబాద్‌లో విద్యాసంస్థలు బంద్‌కు సహకరించాలని ఆ సంఘం జిల్లా నాయకులు ప్రవీన్, రమేష్ కోరారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు ఈ బంద్‌కు సహకరించి వర్గీకరణకు మద్దతు పలకాలని కోరారు.

ముత్యాలమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవం

మునిగలవీడు(నెల్లికుదురు), న్యూస్‌టుడే: మునిగలవీడులో నిర్మించిన శ్రీముత్యాలమ్మ దేవాలయంలో శ్రీరామ భక్తమండలి సమక్షంలో శుక్రవారం ప్రథమ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ పి.నాగరాజు తెలిపారు. మండలంలోని భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

విజయవంతంగా నులి పురుగుల నివారణ దినోత్సవం


నెల్లికుదురులో...

కేసముద్రం, న్యూస్‌టుడే: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని కేసముద్రం(స్టే), ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలకు నులి పురుగుల నివారణకు ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు సృజన, రమాదేవి, తేజస్విని, సిబ్బంది నాగేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, సోనాజీ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కొత్తగూడ, న్యూస్‌టుడే: పిల్లందరికీ నులిపురుగుల నివారణ మాత్రలను వేయించాలని ఎంఈవో లక్ష్మీనారాయణ సూచించారు. గురువారం బూర్కవానిగుంపు ప్రాథమిక పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఎంఈవో ప్రారంభించారు. పాఠశాలకు గైర్హాజరైన పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేయించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మీనర్సు, వైద్యసిబ్బంది శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లోని విద్యార్థులకు వైద్య సిబ్బంది నులి పురుగుల నివారణ మందులను గురువారం పంపిణీ చేశారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని తొర్రూరు ఏఎంసీ వైస్‌ఛైర్మన్ జె.యాలాద్రి, డిప్యూటీ డీఎంహెచ్‌వో రామారావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైద్యురాలు డాక్టర్ జ్యోతి, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.


కొత్తగూడలో మాత్రలు వేస్తున్న ఎంఈవో లక్ష్మీనారాయణ


గంగారంలో...

గంగారం,న్యూస్‌టుడే: విద్యార్థులు వ్యక్తి గత పరిశుభ్రత పాటిస్తే నులిపురుగుల నుంచి రక్షణ పొందొచ్చని గంగారం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్‌నాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో గురువారం నులిపురుగుల నిర్మూలన దిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పలువురికి మాత్రలను వేశారు. తహసీల్దార్ వెంకట్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసం పాపయ్య ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

మహబూబాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: ముకుంద **-గౌతమ్‌నంద,** వెంకట్రామ **-జయ జానకి నాయక,** శ్రీనివాస్ **-నేనే రాజు నేనే మంత్రి,** లక్ష్మి **-ఫిదా**

ఆసుపత్రి సమాచారం

మహబూబాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: ఓపీ పనివేళలు: ఓపీ విభాగం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఉంటుంది. అందుబాటులో ఉండే వైద్యులు: ప్రధాన వైద్యాధికారి: భీం సాగర్ , స్త్రీల శస్త్ర చికిత్స విభాగం : వెంకట్రాములు, వీరన్న, మాలతీరెడ్డి, పూర్ణిమ, ఎన్.కవిత, పి.కవిత , చిన్నపిల్లల వైద్య నిపుణులు: జగదీశ్వర్, మధుసూదన్‌రావు, భీం సాగర్ , జనరల్ ఫిజిషియన్ : బాలునాయక్ ,శస్త్రచికిత్స నిపుణులు: పర్కాల వినిల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు ,కీళ్లు, ఎముకల వైద్య నిపుణులు: కల్వకూరి చంద్రశేఖర్ , అనిస్తీషియా (మత్తు) నిపుణులు : చింత రమేష్, సాయిబాబా, శిరీష్ , జనరల్ వైద్య నిపుణులు: వైదేహి , దంతవైద్య నిపుణులు: రాజ్‌కుమార్, అన్నపూర్ణ , కంటి వైద్య నిపుణులు : సురేందర్, సత్యనారాయణ , మెడికల్ డ్యూటీ డాక్టరు : చంద్రశేఖర్

ప్రత్యేక నవజాత శిశు చికిత్సా కేంద్రం: నోడల్ అధికారి డాక్టరు జగదీశ్వర్, వైద్యులు ప్రమోద్‌రెడ్డి, చక్రవర్తి, రేఖ, స్రవంతి అందుబాటులో ఉంటారు.

- అదనపు సమాచారం కోసం ఆర్‌ఎంవో డాక్టరు భీంసాగర్ ఆసుపత్రి ఫోన్ నెం. 08719- 240403లో సంప్రదించవచ్చు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా

మహబూబాబాద్, న్యూస్‌టుడే: విద్యార్థులకు బోధనా రుసుంలు, ఉపకార వేతనాలు మంజూరు చేయాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక వివేకానంద సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి ఆర్.నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. కార్యక్రమంలో నాయకులు సతీష్, నరేశ్, సాయి, మోతీలాల్, శివ పాల్గొన్నారు.

కళాశాలల బంద్ సంపూర్ణం

కొత్తగూడ, న్యూస్‌టుడే: ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాలలను గురువారం మూసివేయించారు. ఆ సంఘం రాష్ట్రవ్యాప్త బంద్‌లో భాగంగా కొత్తగూడలోని జూనియర్ కళాశాలలను మూసివేయించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు, దుర్గాప్రసాద్, భార్గవ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గూడూరు, న్యూస్‌టుడే: ఫీజు రీయంబర్స్‌మెంట్ వెంటనే చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం తరగతుల బహిష్కరణ చేశారు. ఏబీవీపీ, వనవాసి జిల్లా కన్వీనర్ అఖిల్ ఆధ్వర్యంలో గూడూరులో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల తరగతులను బహిష్కరించారు. కార్యక్రమంలో భాజపా, బీజేవైఎం, ఏబీవీపీ నాయకులు సురేందర్, రాంబాబు, రాజేష్, దేవేందర్, బాలాజి తదితరులు పాల్గొన్నారు.

పాపన్న జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

కేసముద్రం, న్యూస్‌టుడే: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా ఈ నెల 12న స్థానిక మహర్షి జూనియర్ కళాశాలలో నిర్వహించనున్న ఉత్సవాలకు మండలంలోని గౌడ సభ్యులు హాజరు కావాలని గౌడ్ అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మోడెం రవీందర్‌గౌడ్ కోరారు. గురువారం ఇక్కడ సంఘ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కమిటీ సూచనల మేరకు మండల కేంద్రంలో పాపన్న జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం బాధ్యులు చిర్ర యాకాంతం గౌడ్, వల్లాల రవికుమార్, మెరుగు దయాకర్, మోడెం ప్రభాకర్, గంధం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా తెదేపా


మహబూబాబాద్, న్యూస్‌టుడే: పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు అండగా నిలిచే పార్టీ ఒక్క తెదేపాయే అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్యా సునీత పేర్కొన్నారు. పర్వతగిరిలో విద్యుత్ మోటార్ ఆన్ చేయబోయి ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందిన తెదేపా క్రియాశీల కార్యకర్త బానోతు జవహర్‌లాల్ కుటుంబానికి రూ. 2 లక్షల బీమా చెక్‌ను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, వెంకన్న, రామ్మూర్తి, రాములు, భావ్‌సింగ్, భగ్నానాయక్ పాల్గొన్నారు.

మద్యం గొలుసు దుకాణాలపై దాడులు

పెద్దముప్పారం(దంతాలపల్లి), న్యూస్‌టుడే: పెద్దముప్పారం, గున్నేపల్లి గ్రామాల్లో అక్రమ మద్యం గొలుసు దుకాణాలపై పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు రూ.5 వేల విలువ గల మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

విద్యార్థుల నమోదును పెంచాలి

రామన్నగూడెం(నర్సింహులపేట), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల నమోదు పెంచి బలోపేతం చేయాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. ముంగిమడుగు శివారు బొడ్డి తండా, ముంగిమడుగు, రామన్నగూడెం ప్రాథమికోన్నత, నర్సింహులపేట ఉన్నత పాఠశాలలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన పలు పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ముంగిమడుగులో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాలలోని విద్యార్థుల, ఉపాధ్యాయుల, మధ్యాహ్న భోజన రిజిస్టర్లను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో బేస్‌లైన్ పరీక్షల వివరాలు, త్రీఆర్ కార్యక్రమాల నిర్వహణ అమలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహులపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మధ్యాహ్న భోజన వివరాలు తీసుకుంటున్న వెంకటేశ్వర్లు

నేటి చిత్రం

చేప చిక్కేనా...?


కుమ్మరికుంట్ల పెద్ద చెరువులో వర్షంలో చేపలు పడుతున్న దృశ్యం

వ్యవసాయ భూముల మీదుగా వచ్చే వరదనీరంతా కుమ్మరికుంట్ల పెద్ద చెరువులోకి చేరుతోంది. ఈ వరదనీటిలో చేపలు పడుతాయనే ఆశతో గ్రామానికి చెందిన పలువురు చేపల వేటకు పూనుకున్నారు. చెరువులోకి వెళ్లే వరద నీటి ప్రవాహానికి అడ్డుగా వలలు పెట్టి చేపలు పట్టే పనిలో తలమునకలయ్యారు. ఓ వైపు వర్షం కురుస్తున్నా లెక్కచేయకుండా ఇలా చేపలు పడుతూ కన్పించారు. ఈ దృశ్యాల్ని 'న్యూస్‌టుడే' కెమెరాలో బంధించింది

కుమ్మరికుంట్ల(దంతాలపల్లి), న్యూస్‌టుడే

గ్యాస్ సమాచారం

మహబూబాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ, మండలంలోని పలు గ్రామాలకు చెందిన హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు బుక్ చేసుకున్న రెండు రోజులకు సిలిండర్లు సరఫరా చేయనున్నట్లు హెచ్‌పీ గ్యాస్ మేనేజర్ తెలిపారు. ఆన్‌లైన్‌లో నమోదుకు 96660 23456 ఫోన్ నెంబరులో, పూర్తి వివరాలకు 08719-240220 నెంబరుకు సంప్రదించాలన్నారు.

- స్థానిక శ్రీధర ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో గ్యాస్ బుక్ చేసుకున్న పట్టణ, మండలంలోని పలు గ్రామాలకు చెందిన వినియోగదారులకు 24గంటల్లో సిలిండర్లు సరఫరా చేస్తున్నట్లు ఏజెన్సీ మేనేజర్ తెలిపారు. ఆన్‌లైన్‌లో నమోదుకు 98488 24365 నెంబరులో, పూర్తి వివరాలకు 08719-243330 ఫోన్ నెంబరులో సంప్రదించాలన్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రజల్ని చైతన్య పరచాలి

మహబూబాబాద్, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న ఆర్‌ఎంపీ, పీఎంపీలు సీజనల్ వ్యాధులపై ప్రజల్ని చైతన్య పరిచేందుకు కృషి చేయాలని రాష్ట్ర ఆర్‌ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ సలహాదారు బి.వెంకటేశ్వర్లు కోరారు. గురువారం ఇక్కడ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్న మీజిల్స్, రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులు జి.రవీంద్రాచారి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో నజీర్, శ్రీనివాసరాజు, కళాధర్‌వీరారెడ్డి, పురుషోత్తం, యాకయ్య, సర్వర్ పాల్గొన్నారు.

కొమ్ములవంచ(నర్సింహులపేట), న్యూస్‌టుడే: పరిశుభ్రతతోనే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని గ్రామ సర్పంచి సల్లు శారద, బాల వికాస మండల సమన్వయకర్త కందునూరి సుకన్య అన్నారు. కొమ్ములవంచలో గురువారం బాలవికాస ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పట్ల, హరిత హారం గూర్చి, గ్రామస్థులకు అవగాహన కల్పించారు

మహబూబాబాద్

వర్షమానిని పరిశీలన

దంతాలపల్లి, న్యూస్‌టుడే: దంతాలపల్లిలోని విద్యుత్తు ఉపకేంద్రంలో ఏర్పాటు చేసిన వర్షమానిని జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి వెంకటనర్సయ్య గురువారం పరిశీలించారు. వర్షపాతాన్ని కొలిచేందుకు కొన్నేళ్ల కిందట స్థానిక విద్యుత్తు ఉపకేంద్రంలో దీనిని ఏర్పాటు చేశారు. కొద్ది రోజులుగా ఈ వర్షమానిని పని చేయడం లేదు. దీనికి మరమ్మతు పనులు చేపట్టి వినియోగంలోకి తీసుకొచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న సీడీపీవో లక్ష్మీప్రసన్న

నెల్లికుదురు, న్యూస్‌టుడే: మాతా శిశు మరణాలను తగ్గించడానికి ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు ఐసీడీఎస్ సీడీపీవో లక్ష్మీప్రసన్న తెలిపారు. మండల కేంద్రంలోని ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె గురువారం సందర్శించి, పరిశీలించిన అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నపిల్లల తల్లిదండ్రులతో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్న పిల్లలకు నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏసీడీపీవో శైలజ, సూపర్‌వైజర్ వెంకటరమణ, విజయ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-2 ప్రోగ్రాం అధికారి నియామకం

మహబూబాబాద్, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్‌ఎస్‌ఎస్) యూనిట్-2 ప్రోగ్రాం అధికారిగా కళాశాల లైబ్రరీ సైన్స్ విభాగాధిపతి చిత్తనూరి మల్లేశంను నియమించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ జి.పోచయ్య తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ జ్యోతి నుంచి నియామక ఉత్తర్వులను మల్లేశం అందుకున్నారని ఆయన తెలిపారు.

'మరోసారి మోసం చేస్తోంది'

దంతాలపల్లి, న్యూస్‌టుడే: డోర్నకల్ నియోజకవర్గానికి సాగునీటిని అందిస్తామంటూ ప్రభుత్వం మరోసారి మోసం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి జాటోతు రాంచందర్ నాయక్ ఆరోపించారు. దంతాలపల్లిలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మరో పదేళ్లైనా నియోజవర్గానికి కాళేశ్వరం నీళ్లు రావన్నారు. స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అభివృద్ధిని విస్మరించారన్నారు. వర్షాకాలంలో గిరిజన తండాల్లో రహదారులు అధ్వానంగా మారి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా వాటిని పరిశీలించిన సందర్భాల్లేవని ఆరోపించారు. ఆగాపేట శివారు తూర్పుతండా, పెద్దముప్పారం గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

అధికారులపై కేసు నమోదు

నెల్లికుదురు, న్యూస్‌టుడే: మండలంలోని వావిలాల శివారు ధరావత్ తండాకు చెందిన ధరావత్ జాన్సన్ విద్యుత్తు శాఖలో రోజు వారి వేతనం చొప్పున విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురైన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక ఎస్సై గొదరి రాజ్‌కుమార్ కథనం ప్రకారం...వావిలాల గ్రామానికి రెండు రోజుల పాటు విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో, విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ కోసం మరమ్మతు పనులు చేయాలని నెల్లికుదురు సబ్‌ఇంజినీర్ పూర్ణచందర్, వావిలాల ఏఎల్ఎం రాజ్‌కుమార్ ఈ నెల 8న ధరావత్ జాన్సన్‌ను తీసుకెళ్లారు. విద్యుత్తు తీగలు సరిచేయడానికి వావిలాలలోని ముత్యాలమ్మ గుడి సమీపంలోని విద్యుత్తు స్తంభం ఎక్కి తీగలు సరిచేస్తుండగా విద్యుత్తు సరఫరా జరిగి పెద్ద ఎత్తున మంటలు లేశాయి. ఇంతలోనే జాన్సన్ విద్యుదాఘాతం భారిన పడి తీవ్రంగా గాయపడ్డాడు. అక్కడ ఉన్న వారు కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేసి, హుటా హుటీన మహబూబాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి, అక్కడ వైద్యుల సూచన మేరకు వరంగల్‌కు తరలించారు. ఈ ప్రమాద ఘటనకు విద్యుత్తు శాఖలో పని చేస్తోన్న సబ్‌ఇంజినీర్ పూర్ణచందర్, ఏఎల్ఎం రాజ్‌కుమార్ నిర్లక్ష్యమే కారణంగా భావిస్తూ వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జాన్సన్ సోదరుడు క్రాంతికుమార్ చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, విచారణ జరుపుతున్నారు.

అధ్వానంగా పల్లె రహదారులు

పట్టించుకోని పాలకులు

న్యూస్‌టుడే, మహబూబాబాద్ గ్రామీణం

ప్రధాన రహదారులకు రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అంతర్గత రహదారులను పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటి మరమ్మతులకు నిధులు మంజూరు కాకపోవడంతో రహదారుల పరిస్థితి అధ్వానంగా మారింది. దీంతో ఇబ్బందులు తప్పడం లేదు. వర్షాకాలంలో బయటకు వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో 81 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మండలంలోని 20పంచాయతీలలో 120 గిరిజన తండాలు, దళిత వాడల్లో అధ్వానంగా ఉన్న రహదారులు ఎన్నో ఉన్నాయి. కనీసం ద్విచక్రవాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. గ్రామాలు, తండాల్లో రహదారుల ఏర్పాటు నాటి నుంచి కనీసం మరమ్మతులకు నోచుకోవడంలేదు. కొన్ని పంచాయతీలలో తూతూమంత్రంగా గుంతలను మొరంతో పూడ్చినా వర్షాకాలంలో పరిస్థితి యధావిధిగా ఉంటోంది.



గోపాలపురంలో రోడ్డు పరిస్థితి ఇదీ...

రహదారుల పరిస్థితి ఇదీ..

నియోజకవర్గంలోని పలు మండలాల్లో రహదారుల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్నాయి. అనేక గ్రామాల్లోని తండాలకు ఇప్పటికీ రహదారుల సౌకర్యం లేక వెనుకబడి ఉన్నాయి. వీఎస్ లక్ష్మీపురం నుంచి హాజర్యతండాకు రోడ్డు లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 108 వాహనం, ఆటోలు వచ్చే పరిస్థితి కూడా లేదు. పలు సార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తండావాసులు వాపోతున్నారు. మల్యాల నుంచి మాధవాపురం, జంగిలిగొండ నుంచి కేవూలతండా, గుండాలగడ్డ తండా, అయోధ్య నుంచి వెంకట్యాతండా, కంబాలపల్లి నుంచి రాజరాజేశ్వరస్వామి దేవాలయం వరకు రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు తప్పడం లేదు. ఉన్న రహదారులు గుంతలు పడి, కంకరతేలి ఉన్నాయి. రహదారుల పక్కన ముళ్ల చెట్లు ఏపుగా పెరిగి రహదారులు మూసుకపోయాయి. పట్టించుకునే వారు లేరు. ఆయా గ్రామాల ప్రజలు ఇప్పటికీ కాలిబాటన ప్రయాణం చేయాల్సి వస్తుంది. బస్సు సౌకర్యం కూడా ఉండదు. ద్విచక్ర వాహనాలు తరచూ ప్రమాదానికి గురవుతున్నాయి.

తరలిన తెరాస శ్రేణులు

కేసముద్రం, న్యూస్‌టుడే: నిజామాబాద్ జిల్లా పోచంపాడులో నిర్వహించిన పునరుజ్జీవం సభకు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుంచి తెరాస నాయకులు, రైతులు మండలం నుంచి 8 బస్సుల్లో సుమారు 400మంది తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో తెరాస నేతలు మండల అధ్యక్షుడు మాచర్ల రమేశ్, కోఆప్షన్ సభ్యులు నజీర్, నల్ల కిరణ్, ముత్యాల శివకుమార్, యాకూబ్, దీకొండ వెంకన్న, పింగిలి శ్రీనివాస్, కంకల ఐలయ్య, తదితరులు ఉన్నారు.

అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి

మహబూబాబాద్, న్యూస్‌టుడే: ఎఫ్‌సీఐలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ గురువారం ఉమ్మడి రాష్ట్రాల ఎఫ్‌సీఐ జనరల్ మేనేజర్ రాజశేఖర్‌కు వినతి పత్రం అందజేసినట్లు ఎఫ్‌సీఐ డైరెక్టర్ మార్నేని రఘు తెలిపారు. గురువారం సాయంత్రం హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయనను కలిసి పలు సమస్యలను జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన చెప్పారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎఫ్‌సీఐ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఎఫ్‌సీఐ గోదాములను నిర్మించాలని కోరినట్లు పేర్కొన్నారు.

'పాత పింఛను విధానం కొనసాగించే వరకు ఉద్యమం'

నెల్లికుదురు, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పింఛన్ విధానాన్ని కొనసాగించే వరకు ఉద్యమం తప్పదని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.మురళీకృష్ణ, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఉపేందర్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని మండల కేంద్రంలోని అంబేడ్కర్ కూడలిలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు పలువురు నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఐలయ్య, ఆశయ్య, కుమార్, దయాకర్, జంపన్న తదితరులు పాల్గొన్నారు.

గూడూరు,న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరణ చేసే వరకు ఉపాధ్యాయులు, ప్రతి ఉద్యోగి పోరాడాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మైసా శ్రీనివాస్, యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రమేశ్ అన్నారు. డీటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి భాస్కర్ ధర్నా శిబిరాన్ని ప్రారంభించారు. సీపీఎస్ రద్దుకోసం సెప్టెంబర్ 1న జిల్లా కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ చెల్పూరి వెంకన్న, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జాన్ నాయక్, టీసీపీఎస్ఈఏ బత్తుల శ్రీనివాస్, మల్లేశ్, బాలాజి, శ్రీనివాస్, జగ్గయ్య,నిర్మల, శోభరాణి తదితరులు పాల్గొన్నారు.



నెల్లికుదురులో...

కేసముద్రం, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేడ్కరు సెంటరులో గురువారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఒక రోజు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు , తదితరులు పాల్గొన్నారు. శిబిరాన్ని కాంగ్రెస్ నేతలు గుగులోతు దస్రూనాయక్, అంబటి మహేందర్‌రెడ్డి, అల్లం నాగేశ్వర్‌రావు, గుగులోతు వీరూనాయక్, అయూబ్‌ఖాన్, బానోతు చిన్న వెంకన్న తదితరులు సందర్శించి ఉపాధ్యాయులకు మద్దతు పలికారు.

కొత్తగూడ, న్యూస్‌టుడే: సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ గురువారం కొత్తగూడ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉపాధ్యాయులు ఆందోళన నిర్వహించారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికి స్పందించడం లేదన్నారు. ఉపాధ్యాయ సంఘాలన్నీ ఈ ఆందోళనలో పాల్గొన్నట్లు చెప్పారు. ఈ ఆందోళనలో ఉపాధ్యాయ సంఘాల నేతలు జాన్‌నాయక్, రమేష్, సుమన్, గోవర్ధన్, భాస్కర్, శ్రీనివాస్, వీరస్వామి, కిషిందర్, సాంబయ్య, ఓ.శ్రీనివాస్, లక్ష్మయ్య, పొట్టయ్య, సురేందర్, రాకేష్‌శర్మ, నాగయ్య, నర్సింగరావు, శ్రీరాములు, సూర్యనారాయణ, కొత్తగూడ సర్పంచి తిరుపతి, పీడీఎస్‌యూ నేత మహేందర్ పాల్గొన్నారు



గూడూరులో...



కేసముద్రంలో...



కొత్తగూడలో ఆందోళన నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

CLASSIFIEDS

YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, PAINTS, HOMEO ... GIFTS, COURIERS, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS

BUSINESS SERVICES

POULTRY

నాటు కోళ్ళు, నాటు కోడి గ్రుడ్లు, కౌజు పిట్టలు బల్క్‌గా సప్లై చేయబడును. సంప్రదించండి. Cell: 95156 91543, 70137 10104.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

Green Honda Offering Exchange Cars for Sale @ Reasonable Price, Honda Mobilio-2014, Tata Nano-2009, Hyundai Verna 2007, Volkswagon Polo-2011, Tata Zest-2015, and Honda Demo Cars also available for Sale. Contact: 7799914027

BUSINESS SERVICES

GST ఫ్రాంచైజీలు
GST సువిధా ప్రొవైడర్ Old వరంగల్ జిల్లాలో కేంద్రాలు ఏర్పాటు చేయుటకు ప్రాంతాల వారిగా ఫ్రాంచైజీలు ఇవ్వబడును.
సంప్రదించండి
WGL - 9441237056
BHPL - 9908889240

BUSINESS OFFER

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చెసై. రోజు 3,000 సంపాదించుకోవచ్చు. అచ్చు మైనము మేము ఇస్తాము. No Charges. ✆ 07338784267, 09790852975.

మైనపు వత్తులు తయారుచేసి రోజూ రూ. 2700 సంపాదించండి. ముడిసరుకు మేమే ఇస్తాం, కొంటాం. శ్రీ Madha ✆ 07550173997/ 07550173998.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు మేమే ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 88859 88884.

EDUCATION

కేవలం 3 నెలల్లో BA, B.Com, B.Sc, డిప్లొమా, B.Tech, M.Tech పూర్తి చేసుకోవచ్చు. UGC (Approved). శ్రీవైష్ణవి ఎడ్యుకేషనల్ అకాడమి, మయూరి మాల్, నయీంనగర్, HNK. 9866157999, 0870-2557999.

కేవలం 2 1/2 నెలల్లోనే ఇంటర్/ డిగ్రీ, డిప్లొమా, బిటెక్, ఎమ్.టెక్, MBA, M.Phil, PhD పూర్తి. Eligible for Govt & Private Jobs. C/o DSR కాలేజి, HNK, Cell: 9346634381.

ఫ్రీడమ్ ఆఫర్: ఉచిత కంప్యూటర్ శిక్షణ, ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ ఎటువంటి ఫీజు లేదు. 200 స్టూడెంట్స్‌కి మాత్రమే. Softech, HNK. విద్యార్థి WGL @ 9290363636.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీ లక్ష్మి హెల్త్ & హోంకేర్ సర్వీస్ వృద్ధులకు, మంచానున్నవారికి ఆయా/ అటెండర్ల సేవలు మీ ఇంటివద్ద/ మా హోమ్‌లో (పార్ట్‌టైం సర్వీస్) సౌకర్యం కలదు. ✆ 9676313730/ 8520951157

REAL ESTATE

PLOT FOR SALE

అతివేగంగా అభివృద్ధి చెందుతున్న యాదగిరిగుట్టలో సకల సౌకర్యాలు గల హైవే ఫేసింగ్ లే అవుట్స్‌లో ప్లాట్లు కలవు. EMI సదుపాయం కలదు. (ఏజెంట్లు కావలెను) ✆ 9052055666

PROPERTY FOR SALE

స్కూల్ బిల్డింగ్, స్థలం అమ్మబడును. 1 1/2 ఎకరం స్థలం, 1600 sft బిల్డింగ్ అమ్మబడును. పత్తిపాకరోడ్, మహ-బాద్ సెల్: 9989214726.

TO-LET

COMMERCIAL

సుబేదారి మెయిన్ రోడ్డులో APGVB BANK ఎదురుగా కమర్షియల్ కాంప్లెక్స్ 1750 SFTల బిల్డింగ్ షోరూంలకు, ఆఫీసు, హాస్పిటల్, బ్యాంక్‌లకు కిరాయికి ఇవ్వబడును. 9440325787.

SITUATIONS VACANT

Wanted Relationship Manager For Life Insurance Company Qly: Any Degree+2years Any Sales Experiance, Salary: 18000-25000/-, + Inct. Cell: 80748 40929.

URGENT Req: Sales Managers in Star Health Ins. Co. Your area wise. Good Salary+ Incentives. ✆ 7799558844/ 7799323478.

HSF లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్, సేల్స్ M/F టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, మార్కెటింగ్ P/F Time. అర్జెంట్‌గా కావలెను. 7075507232.

"డైరెక్టుజాబ్" నర్సింగ్‌కేర్, పేషెంట్‌కేర్ (M/F) స్టాఫ్ కావలెను. జీ॥ 8000 - 16000/- వరకు ఉచిత వసతి + భోజనం చదువున్నా/ లేకున్నా 9966310431/ 9010137634.

లక్ష్మి శ్రీ వెంకటేశ్వర జ్ఞానపీఠం తిరుపతి సంస్థలో ప్రచార కార్యకర్తలుగా పనిచేయుటకు జీ॥ మం॥ వారిగా స్త్రీ/పు కావలెను. అర్హత 10th to డిగ్రీ Age: 25-45 years ఆకర్షణీయమైన వేతనం. సెల్: 98483 82362.

Data Entry Morn & Evening Shift లో ఆపరేటర్స్ కావలెను. హోమ్‌బేస్‌డ్ Online Work ఇవ్వబడును. 9160155545, 08706665534.

ఫిజులేదు. Hydలో క్యాటరింగ్ బాయ్స్ కావలెను. Age:18-25. జీతం: 10 వేలు నుండి 13,500/- రూం+ మీల్స్ ఫ్రీ, యునిఫాం ఫ్రీ. Ph:9182665750/ 9885283513

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ Hyderabadలో మార్కెటింగ్ చేయుటకు M/F Manager & ఏజెంట్లు కావలెను. మంచిజీతం+ కమీషన్. ఉచిత వసతి కలదు. ✆ 9652603300, 9581380134.

Girls Candidates, Interested in Mehandi, Dhandiya, Dance, Nail Art, Anchor, Singing & Welcoming Ceremony Contact US @ 7416838007.

HYD 5 స్టార్ హోటల్‌లో పనిచేయుటకు హెల్పర్స్, సర్వీస్ బాయ్స్ కావలెను. జీతం: 6వే- 12వేలు. Age: 18-25 రూం+ మీల్స్ ఫ్రీ. బస్‌పాస్ ఫ్రీ. ✆ 9581678034/ 8639879970

Required For G.S.T. Center (F) Commer's Graduates with Computer Knowledge & Executives (M) in Hanmakonda, Cont: 7989348244.

కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి, మంచి వాక్‌చాతుర్యం కల్గిన లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. హన్మకొండ. సంప్ర॥ 9154401449.

SWAS సంస్థ నందు జాబ్ చేయుటకు స్త్రీ/పు లు కావలెను. వయస్సు: 20-35 సం॥లోపు. Q : డిగ్రీ, జీ : Rs. 10,000/-. సంప్ర : 8790549373, 8790549779.

హన్మకొండ మరియు వరంగల్ పట్టణంలోని ప్రముఖ ఆటో షోరూం నందు పనిచేయుటకు అనుభవం కలిగిన అకౌంటెంట్, క్యాషియర్ కావలెను. సం॥ 7032232220.

SSBS ఇండస్ట్రీ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్లు కం., కంప్యూటర్ ఆపరేటర్, ఇన్‌ఛార్జ్‌లు, టీమ్ లీడర్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 15,000 - 20,000. ✆ 72860 55526, 70953 08439.

MARKETING / SALES

J.S.R. గ్రూప్ సన్‌సిటీ యాదగిరిగుట్ట, వరంగల్ హైవేలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్‌కు టీమ్‌లీడర్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+కమీషన్+ఇన్సెంటీవ్స్ ఇవ్వబడును. Ph: 7799893899

FACULTY / TEACHERS

Wanted Teachers Requirement Maths & Telugu pre-primary Good Communication Skills & Fluent English, HNK. 9030036981.

TOURS & TRAVELS

కావేరిపుష్కరాలు, శ్రీరంగం, మైసూర్, శృంగేరి, గోకర్ణం,మూకాంబిక 7 రో॥ 7200/-10-9 & 15-9 ★ కాశిమినిటూర్,కాశి,ప్రయాగ. 3రో॥ వ॥ భో॥ 3000/- sep-4 సత్యసాయి సేవాసమాజ్ 9618933189.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



నిట్‌లో ఎన్నికల కోలాహలం



- ☛ విద్యార్థి మండలి అధ్యక్ష పదవికి నేడు ప్రత్యక్ష ఎన్నిక
- ☛ ఏర్పాట్లు పూర్తి

నిట్‌క్యాంపస్, న్యూస్‌టుడే: ప్రతిష్ఠాత్మక జాతీయ సాంకేతిక విద్యాసంస్థ(ఎన్ఐటీ) వరంగల్ క్యాంపస్‌లో విద్యార్థి మండలి ఎన్నికలకు విద్యార్థులు సిద్ధమవుతున్నారు. విద్యార్థి మండలిలోని పదవులకు పోటీ చేయడానికిగాను ఈ ఏడాది అకడమిక్ పరీక్షల్లో 7.5 సీజీపీఏ గ్రేడ్ ఉండాలని నిట్ యాజమాన్యం నిర్ణయించడంతో విద్యార్థులు భారీ ఆందోళన చేపట్టారు. దీంతో యాజమాన్యం తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకొని సీజీపీఏ నిబంధనను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. విద్యార్థి మండలి ఎన్నికల్లో బీటెక్, ఎంటెక్, ఎంసీఏ, ఎస్‌వోఎం, ఎమ్మెస్సీ రసాయన శాస్త్రం, టెక్‌ఫిజిక్స్, గణితం కోర్సులు చదువుతున్న విద్యార్థులందరు ఎన్నికల్లో విద్యార్థి ప్రతినిధులను ఎన్నుకునేందుకు సిద్ధమవుతున్నారు. పరిశోధకులను మినహాయించి మిగిలిన అన్ని యూజీ, పీజీ కోర్సులకు చెందిన సుమారు నాలుగు వేల మందికిపైగా విద్యార్థులు ఓటు వేయనున్నారు. గతంలో బీటెక్‌లోని విభాగాల వారీగా ముందుగా తరగతిగది ప్రతినిధులను (సీఆర్) ఎన్నుకునేవారు. అనంతరం సీఆర్‌లు విద్యార్థి మండలి అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడు, సంయుక్త కార్యదర్శులును పరోక్ష పద్ధతిలో ఎన్నుకునేవారు.

నాలుగు వేల మందికిపైగా విద్యార్థులు..

ఈ ఏడాది విద్యార్థి మండలి ఎన్నికల్లో అధ్యక్షుడితోపాటు మిగిలిన పోస్టులను సీఆర్‌లు కాకుండా ప్రత్యక్షంగా విద్యార్థులే ఎన్నుకోనున్నారు. దీంతో మొత్తంగా నిట్‌లోని సుమారు నాలుగు వేల మందికిపైగా విద్యార్థులు తమ ప్రతినిధిని ఎన్నుకునేందుకు ఓటు వేయనున్నారు. అధ్యక్ష పదవికి బీటెక్ కెమికల్ విభాగానికి చెందిన అఖిల్ పాపినేని, ఈసీఈ విభాగానికి చెందిన హర్షలు రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. విద్యార్థులు ఈ రెండు ప్యానళ్ల నుంచి మండలిలోని ఇతర పోర్టుఫోలియో పదవులకు, సీఆర్‌లకు ఎన్నికలలో ఓట్లు వేయనున్నారు. 11వ తేదీన నిట్ క్యాంపస్‌లో విద్యార్థి మండలి ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యార్థి మండలి ఎన్నికల నిర్వహణకు చీఫ్ ప్యాట్రన్‌గా డైరెక్టర్ జీఆర్‌సీరెడ్డి వ్యవహరిస్తారు. ఎన్నికల నిర్వహణ పర్యవేక్షణ ప్రక్రియను విద్యార్థి వ్యవహారాల విభాగం డీన్ ఆచార్య ఎస్‌వీఎస్‌ఏ. రమణారెడ్డి నిర్వహించనున్నారు. ఈ ఏడాది కొత్తగా అధ్యక్ష పదవికి నేరుగా ఎన్నికలు జరుగుతుండటంతో ఎన్నికలు ఎలా నిర్వహించాలనే అంశంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో అధ్యక్ష, పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థులు బహిరంగ మైదానంలో సమావేశం నిర్వహించి విద్యార్థులనుద్దేశించి వాళ్లు ఎందుకు పోటీ చేయాలనుకుంటున్నారు. ఏమి చేస్తారు.. తదితర అంశాలను తెలియజేసేందుకు వ్యూహరచన సిద్ధం చేస్తున్నారు. మొత్తంగా నిట్‌లో ఎన్నికలు ప్రజాస్వామ్యంలో ఓటు విలువను వినియోగించుకోవడంతోపాటు నాయకత్వ లక్షణాలు వృద్ధి చెందడానికి దోహదపడతాయని పలువర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

విద్యార్థి మండలి ఏం చేస్తుందంటే..

నిట్‌లో విద్యార్థి మండలికి ఎన్నికైన ప్రతినిధులు విద్యార్థుల సమస్యలను సంబంధిత అధికారులు, యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవడం దీని ప్రధాన ఉద్దేశం. ప్రతి చిన్న అంశానికి తరగతులు బహిష్కరించి ఆందోళనలు, ధర్నాలకు దిగకుండా ముందుగా కౌన్సిల్ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేలా కృషిచేస్తారు. అంతేకాకుండా నిట్‌లో విద్యార్థులే స్వయంగా తమలోని నాయకత్వ, నిర్వహణ సామర్థ్యాలు పెంచుకోవడానికిగాను సాంకేతిక ఉత్సవం (టెక్నోజియాన్), వసంతోత్సవం (స్ప్రింగ్‌స్ప్రీ) ఫెస్టులు ఘనంగా నిర్వహిస్తారు. ఈ రెండు ఉత్సవాలు దక్షిణ భారతదేశంలోనే ప్రఖ్యాతి గడించడంతో వీటిని సమర్థవంతంగా నిర్వహించడం విద్యార్థులు ఒక సవాల్‌గా స్వీకరిస్తారు. భారీ నిర్వహణ వ్యయంతో నిర్వహించే ఉత్సవాలకు కళాశాల యాజమాన్యంతో మంచి వాతావరణంలో పనిచేయడానికి వీలుగా విద్యార్థి మండలి ప్రతినిధులు కీలక పాత్ర పోషిస్తారు. వీటితోపాటు అకడమిక్‌గా సెమిస్టర్ పరీక్షలు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, డిస్పెన్సరీ, వసతిగృహాలలో మౌలిక వసతులు తదితర అంశాలలో ఎలాంటి సమస్యలున్నా విద్యార్థులు ముందుగా విద్యార్థి మండలి ద్వారా యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తోంది. గతంలో విద్యార్థిమండలి నిట్‌లో పలు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారనే అంశంపై డైరెక్టర్‌కు వ్యతిరేకంగా పోరాడి పదవి నుంచి దిగిపోయేవిధంగా ఉద్యమించారు. అనంతరం ఎంహెచ్‌ఆర్డీ దృష్టికి కూడా పలు అంశాలను తీసుకెళ్లిన చరిత్ర విద్యార్థి మండలి నిర్వాహకులకు ఉంది.

నర్సంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

సీఎస్‌ను కలిసి అఖిలపక్ష నాయకులు



ఎస్పీ.సింగ్‌తో మాట్లాడుతున్న అఖిలపక్ష నేతలు

బాలసముద్రం, నర్సంపేట, న్యూస్‌టుడే : నర్సంపేటను వరంగల్ గ్రామీణ జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ గురువారం నర్సంపేట నియోజకవర్గ అఖిలపక్ష ఐకాస నాయకులు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎస్పీ. సింగ్‌ను హైదరాబాద్‌లో కలిశారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి నేతృత్వంలో ఐకాస నేతలు సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రం ఏర్పాటుకు నర్సంపేట పట్టణానికి అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. రాష్ట్రం ఏర్పాటు చేసిన 31 జిల్లాలో పోలిస్తే గ్రామీణ జిల్లాకు అన్యాయం జరుగుతుందన్నారు. జిల్లా పరిపాలన కేంద్రాన్ని ప్రకటించకపోవడంతో ప్రజల్లో ఆందోళన నెలకొందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాను శాస్త్రీయంగా విభజించలేదని తెలిపారు. పరకాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించి జయశంకర్ జిల్లాలో కలపాలని, వర్ధన్నపేటను అర్బన్‌లో కలపాలని ఆందోళనలు జరిగాయన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పరిశీలిస్తే నర్సంపేటలో అన్ని వనరులు ఉన్నాయని చెప్పారు. అన్ని రాజకీయ పార్టీలు ఐకాస ఏర్పాటు చేస్తుంటే ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవడంలేదన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచించి నర్సంపేట కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐకాస నాయకులు అంబటి శ్రీనివాస్, నాగెల్లి సారంగం, ఎర్ర యాకూబ్‌రెడ్డి, బూర్గు రవీందర్‌గౌడ్, కొడిదెల సంజయ్‌కుమార్, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, బొట్ల పవన్ తదితరులు పాల్గొన్నట్లు తెదేపా జిల్లా కార్యాలయం నుంచి టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాటోత్ సంతోష్‌నాయక్ ప్రకటనలో పేర్కొన్నారు.

స్వచ్ఛతకు చేరువగా

నాలుగైదు రోజుల్లో వంద శాతం పూర్తికి కసరత్తు



పట్టణంలోని 13వ వార్డు శివారు కాలనీల్లో నిర్మాణం చేసిన మరుగుదొడ్డి

మహబూబాబాద్, న్యూస్‌టుడే: మహబూబాబాద్ పురపాలక సంఘాన్ని బహిరంగ మల విసర్జన రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని నిర్దేశిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వంద రోజుల ప్రణాళికలో భాగంగా ఆగస్టు 10కి చివరి గడువు విధించింది. అయితే వివిధ కారణాలతో పట్టణంలో మరుగుదొడ్ల నిర్మాణం పనులు వేగంగా ముందుకు సాగడం లేదు. మరుగు దొడ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, సిమెంట్ రింగులు, నిర్మాణ కార్మికుల కొరతతో పాటు వివిధ వార్డుల్లో లబ్ధిదారులు ఉత్సాహంగా ముందుకు రాకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో పనులు మందకొడిగా సాగుతున్నాయి. గురువారం నాటికే మొత్తం నిర్మాణ పనులు పూర్తికావల్సి ఉండగా 1609 మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయినట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. 28 వార్డుల్లో అత్యధికంగా నాలుగు వార్డుల్లో 200కు పైగా మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టారు. వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం లక్ష్యంతో పురపాలక అధికారులు పూర్తి సమయాన్ని ఓడీఎఫ్‌కే కేటాయించారు. వివిధ అడ్డంకులను దాటుకుంటూ ఈ నెల ఆగస్టు 15 లోపు వందశాతం పూర్తి చేయాలనే లక్ష్యంతో అధికారులు, సిబ్బంది ముందుకెళ్తున్నారు.

అన్ని పనులు పక్కన బెట్టి..

రెండేళ్ల క్రితమే స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రారంభమైన మహబూబాబాద్ పురపాలక సంఘం మాత్రం నిర్మాణంలో వెనకబడిపోయింది. దరఖాస్తులకే పరిమితం కాగా ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఓడీఎఫ్‌పై ప్రధాన దృష్టి సారించడంతో పాటు లక్ష్యాన్ని సాధిస్తేనే ఇతర నిధులు మంజూరు చేస్తామంటూ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేయడంతో పట్టణంలో స్వచ్ఛతకు అడుగులు వేశారు. సంపూర్ణ బహిరంగ మల విసర్జన రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ఆర్డీవో భాస్కర రావు ఇన్‌ఛార్జి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టాక ప్రధాన దృష్టి వీటిపైనే కేంద్రీకరించారు. మే 30న ఒకే రోజు 1250 మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. పట్టణంలో ఇతర అభివృద్ధి పనులతో పాటు, ఇళ్ల నిర్మాణ అనుమతులు, స్థలాల క్రమబద్ధీకరణ, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలను కూడా పక్కన బెట్టి వీటి నిర్మాణంపైనే ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. పురపాలక సిబ్బందితో పాటు, మహిళా సంఘాల సభ్యులను భాగస్వాములను చేస్తూ మెప్మా సిబ్బందికి, ఎంపిక చేసిన గుత్తేదారులతో నిర్మాణ పనులు ప్రారంభించారు. కొన్ని వార్డుల్లో స్థానిక వార్డు సభ్యులు కూడా ఉత్సాహంగా ముందుకు వెళుతూ వారు కూడా మరుగుదొడ్ల నిర్మాణ బాధ్యతలు తీసుకోవడంతో ఈ కార్యక్రమం కొంత ముందుకు సాగుతోంది. ఇటీవల కురిసిన వర్షాల వల్ల ఈ లక్ష్యానికి ఆటంకం కలిగింది. అయితే ఈ నెల 10 లోపు పూర్తి చేయాల్సిన వంద శాతం పనులను పొడిగిస్తూ మరో ఐదు రోజుల్లో వీటిని పూర్తి చేసేందుకు అధికారులు నిమగ్నమయ్యారు. అయితే 28 వార్డుల్లో తాజాగా 25 వార్డును బహిరంగ మల విసర్జన రహిత వార్డుగా కమిషనర్ ప్రకటించారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన పనులను పూర్తి చేయించాలనే ఉద్దేశంతో అధికారులు ఆ పనులపైనే దృష్టి సారించారు.

శివారు కాలనీల్లో అసలు సమస్య

మరుగుదొడ్ల నిర్మాణ సమస్య శివారు కాలనీల్లో ఎక్కువగా కనిపిస్తోంది. 28 వార్డుల్లో అత్యధికంగా 14 వార్డుల్లో మరుగుదొడ్లు లేవు. నాలుగో వార్డులో 274 నిర్మాణం చేయాల్సి ఉండగా 142 పూర్తయ్యాయి. 13వ వార్డులో 229 చేయాల్సి ఉండగా 134 పూర్తి చేశారు. 15వ వార్డులో 297 నిర్మాణాలు ప్రారంభించగా 109 పూర్తి చేశారు. 17వ వార్డులో 228 నిర్మాణాలకు 148 బుధవారం సాయంత్రం వరకు పూర్తయినట్లు అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. సంపూర్ణ మల విసర్జన రహిత పట్టణంగా తీర్చిదిద్దాలనే లక్ష్యానికి ప్రజల నుంచి పూర్తి సహకారం ఉంటేనే సాధ్యమవుతుంది.

నిర్మాణాలు ఇలా..

బహిరంగ మల విసర్జన రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన స్వచ్ఛ భారత్-స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 28 వార్డుల్లో కొత్తగా మరుగుదొడ్ల నిర్మాణానికి 3,501 మంది దరఖాస్తులు చేసుకున్నారు. 99 మంది అపరిశుద్ధ మరుగుదొడ్ల పునరుద్ధరణకు దరఖాస్తులు చేశారు. వీటిలో మహిళా సమాఖ్యలు 3,585 దరఖాస్తులను ఆమోదించాయి. అయితే పురపాలక సంఘం మాత్రం 2,861 దరఖాస్తులను ఆమోదించింది. 2,861 మరుగుదొడ్ల నిర్మాణానికి వీటిలో ఇప్పటివరకు 1609 పూర్తి చేశారు. సగం వరకు పూర్తయిన 826 మంది లబ్ధిదారులకు మొదటి విడత బిల్లులు చెల్లించారు. 371 వివిధ ప్రాథమిక దశల్లో ఉన్నాయి. మిగిలిన ఈ ఐదు రోజుల్లో పనులను పూర్తి చేయించేందుకు అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం నాటికి ఈ లక్ష్యం చేరుకుంటారో లేదో చూడాల్సి ఉంది.

లక్ష్యాన్ని పూర్తి చేస్తాం

–జి.భాస్కరరావు, ఇన్‌ఛార్జి కమిషనర్

పట్టణాన్ని బహిరంగ రహిత మలవిసర్జన పట్టణంగా తీర్చిదిద్దే లక్ష్యాన్ని నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలని భావించాం. అయితే ఇప్పటికే ఆ లక్ష్యానికి చేరువలో ఉన్నాం. పురపాలక సంఘంలో అత్యవసర పనులను మినహాయించి ఇతర పనులను కొంత వరకు పక్కన బెట్టి మరుగుదొడ్ల నిర్మాణం పైనే దృష్టి సారించాం. ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి 8, 9 గంటల వరకు కూడా ఇదే పనిలో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. నాలుగైదు రోజుల్లోనే చేపట్టిన పనులను పూర్తి చేస్తాం.

మరుగుదొడ్ల నిర్మాణాలు

వచ్చిన దరఖాస్తులు	సమైక్య సంఘాలు ఆమోదించినవి	పురపాలక సంఘం ఆమోదించినవి	పూర్తయినవి	మొదటి విడత బిల్లు చెల్లింపు	వివిధ ప్రాథమిక దశల్లో
3,600	3,585	2,861	1609	826	371

వ్యాధులను దరిచేరనీయొద్దు

- ❑ విద్యార్థినులకు మాత్రలు వేసిన కలెక్టర్ ప్రీతీమీన
- ❑ నులిపురుగుల నివారణ కార్యక్రమం ప్రారంభం



గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్న దృశ్యం



గురుకులంలో కుమార్తెకు సీటు ఇప్పించాలని కలెక్టర్‌ను కోరుతున్న మహిళ

కురవి, న్యూస్‌టుడే: వ్యాధులు రాకుండా విద్యార్థినులు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పాలనాధికారి ప్రీతీమీన అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినం సందర్భంగా ఆమె గురువారం కురవి గిరిజన ఏకలవ్య గురుకుల పాఠశాలలో ప్రభుత్వం ముద్రించిన నులి పురుగుల నివారణ ప్రచార గోడ పత్రికలను ఆవిష్కరించారు. విద్యార్థినులకు మాత్రలు వేసి హరితహారంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. చిన్న వయసులో పిల్లలు ఇతర వంట పదార్థాలు తినడం, అపరిశుభ్రంగా ఉండటం వల్ల కడుపులో నులి పురుగులు పెరిగి అనారోగ్యం పాలు చేస్తాయన్నారు. వీటి నివారణ కోసం ప్రభుత్వం ఉచితంగా మాత్రలను సరఫరా చేస్తోందన్నారు. వీటితో పాటు తట్టు, మీజిల్స్ రాకుండా మాత్రలు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మలేరియా రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ ప్రభావతి, జిల్లా వైద్యాధికారి శ్రీరాం, ఎంపీపీ బజ్జూరి ఉమ, ఎంపీడీవో విజయలక్ష్మి, జిల్లా శిశు సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా, వెంకటరమణ, పాఠశాల ప్రిన్సిపల్ రమేష్‌రెడ్డి వైద్య సిబ్బంది పాల్గొన్నారు..

గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌పై ఆగ్రహం

కురవి, న్యూస్‌టుడే: బలపాల శివారు లింగ్యాతండాకు చెందిన బానోతు సునీత తన కుమార్తెకు గురుకులం సీటు ఇప్పించాలని గురువారం వినతి పత్రం ఇచ్చింది. కొన్ని రోజులుగా తిరుగుతున్నా గురుకుల పాఠశాలలో పట్టించుకోవడం లేదని కలెక్టర్ ప్రీతీమీనతో ఆవేదన వ్యక్తం చేసింది. స్పందించిన కలెక్టర్ ప్రీతీమీన ఇన్ని రోజులుగా తిరుగుతున్నా ఎందుకు నిర్లక్ష్యం చేశారని పాఠశాల ప్రిన్సిపల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన బాలిక ఇంటి వద్ద ఎలా ఉండి చదువుతుందని మందలించారు. ఎట్టి పరిస్థితుల్లో సీటు ఇవ్వాలని ఆదేశించింది. వెంటనే స్పందించిన జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నారాయణస్వామి ప్రిన్సిపల్ రమేష్‌రెడ్డితో మాట్లాడి విద్యార్థి హారికకు ఐదో తరగతిలో సీటు కల్పిస్తున్నట్లు ప్రకటించారు.

పర్యావరణ పరిరక్షణ మొక్కల ద్వారానే సాధ్యం

మహబూబాబాద్, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నాటిన ప్రతి మొక్కనూ బాధ్యతతో పెంచడం ద్వారానే సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ప్రీతీమీన అన్నారు. మండలంలోని నక్కబండ అటవీ ప్రాంతంలో గురువారం అటవీశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 25 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న నక్కబండ అటవీ ప్రాంతంలో 2,500 మొక్కలను నాటుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా హరితహారం ప్రత్యేకాధికారిణి సుజాత, అటవీశాఖాధికారులు సదానందం, నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కురవి, న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టపడి చదివి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఇస్రో శాస్త్రవేత్త రవీంద్రకుమార్ అన్నారు. హైదరాబాద్ ఇస్రో (నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ) బృందం ఆధ్వర్యంలో గురువారం కురవి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు ఎక్కువగా డాక్టర్లు, ఇంజినీర్లు వంటి వాటిపై ఎక్కువ మక్కువ చూపుతున్నారన్నారు. శాస్త్రవేత్తలు అనగానే భయంతో వెనుకంజ వేస్తున్నారన్నారు. పెరుగుతున్న పరిజ్ఞానంపై అవగాహన పెంచుకుని పల్లెల నుంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వప్న, శివశంకర్, అభినయ్ పాల్గొన్నారు.

పోరాట యోధుల జీవితాలనుంచి స్ఫూర్తి పొందాలి

తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క

మన్నెగూడెం(డోర్నకల్), న్యూస్‌టుడే: పోరాట యోధుల జీవితాల్లోంచి నేటి యువత స్ఫూర్తి పొందాలని తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క పేర్కొన్నారు. మన్నెగూడెం రెవెన్యూ పరిధిలోని అందనాలపాడు గ్రామంలో నిర్మించిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మేకల నాగయ్య స్మారక స్తూపం ఆవిష్కరణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత ప్రత్యేక ఆహ్వానితుడుగా పాల్గొన్న తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కాకి లక్ష్మారెడ్డి స్తూపాన్ని ఆవిష్కరించారు. జెండాను సీపీఐ(ఎంఎల్-న్యూడెమోక్రసీ) రాష్ట్ర సహాయ కార్యదర్శి పోటు రంగారావు ఎగరవేశారు. నాగయ్య చిత్రపటానికి సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ పూల మాలలు వేశారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. విమలక్క ప్రధానోపన్యాసం చేస్తూ భూమి భుక్తి పీడిత జన విముక్తి కోసం నాటి పోరాట యోధులు జరిపిన పోరాటాలు చరిత్రలో చిరస్మరణీయంగా మిగిలిపోతాయని చెప్పారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరులో అమరులైన విమలక్క పేరుపేరునా స్మరిస్తూ నివాళులర్పించారు. డోర్నకల్, గార్ల, బయ్యారం, పెరుమాండ్లసంకీస, అందనాలపాడు, పిండిప్రోలు, సీరోలు, కాంపెల్లి తదితర గ్రామాల్లో నాడు జరిగిన దారుణాలకు ఎదురొడ్డి పోరాడిన యోధుడు నాగయ్యని పేర్కొన్నారు. భూస్వాముల ఆగడాలకు అడ్డుకట్ట వేయడానికి నాగయ్య నేతృత్వంలో ప్రజలు తిరుగుబాటుకు సిద్ధపడిన వైనాన్ని ఆమె తన ప్రసంగంలో ప్రస్తావించారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి జె. విశ్వ, యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణం, నాగయ్య తనయులు హరినాథబాబు, సుగుణారావు, భార్య లక్ష్మీదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రియమైన బాపూజీ.. అందుకోండి మా లేఖలు




అమ్మపాలెంలో లేఖలు రాస్తున్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు

అమ్మపాలెం(డోర్నకల్), న్యూస్‌టుడే: అమ్మపాలెం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు గురువారం మహాత్ముడికి లేఖలు రాశారు. 'ప్రియమైన బాపూజీ.... మీరు మాకు ప్రేరణ' శీర్షికతో పోస్టల్ శాఖ ఉత్తరాల పోటీ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నెల 7న 'ఈనాడు' లో వచ్చిన మధ్య పేజీ కథనానికి స్పందించి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు ఇన్లాండ్ కవర్లు సమకూర్చారు. వీటిపై బాలబాలికలు బాపూజీ నుంచి తాము పొందిన స్ఫూర్తి గూర్చి తమ అభిప్రాయాలు రాశారు. డోర్నకల్ పోస్టాఫీసులోని ఉత్తరాల పెట్టెలో వీటిని పోస్టు చేశారు. కార్యక్రమం నిర్వహణను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ విత్తనాల సుధాకర్, ఉపాధ్యాయులు హేమలత, షేక్ నూర్జహాన్, సుమలత, లక్ష్మీ ప్రసాద్, విద్యా వలంటీర్ కవిత పాల్గొన్నారు.


ఎస్సారెస్పీ ప్రాజెక్టుపైకి వెళ్తున్న ముఖ్యమంత్రి వాహన శ్రేణి


కరీంనగర్, మెదక్ జిల్లా నేతల మాటామంతి


వేదికపై వేములవాడ ఎమ్మెల్యే రమేష్, మంత్రి పద్మారావు, రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్


వేదికపై మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్


సభా ప్రాంగణానికి వస్తున్న కరీంనగర్ ఎంపీ వినోద్, ఎమ్మెల్యే దయాకర్ రావు, వరంగల్ నేతలు

శ్రీరామ జన సాగరం

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 46 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో చేపడుతున్న శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకానికి గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం పోచంపాడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నల్గొండ, ఖమ్మం, నిజామాబాద్ తదితర జిల్లాల నుంచి రైతులు, తెరాస శ్రేణులు భారీగా తరలివచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టు ఆవశ్యకత గురించి వివరించారు. మేడిగడ్డ నుంచి రోజుకు రెండు టీఎంసీల నీరు ఎత్తిపోసి ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేసితీరుతామని పేర్కొన్నారు. - ఈనాడు, నిజామాబాద్


వేదిక వద్ద ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్న హోం మంత్రి నాయిని


వేదిక వద్ద మంత్రి ఈటలతో ఎమ్మెల్సీ ఫరీదొద్దీన్


ఎంపీ కవితతో మంత్రి పోచారం


జుక్కల్, బోధన్ ఎమ్మెల్యేలు హన్మంత్ షిండే, షకీల్, నిజామాబాద్ జడ్పీ ఛైర్మన్ రాజు






పునరుజ్జీవ పథకం పైలాన్ ఇదే


ప్రదర్శనతో సభా ప్రాంగణానికి వస్తున్న మత్స్యకారులు




జాతీయ రహదారిపై నిలిచిన వాహనాలు : ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శన


అభివాదం చేస్తున్న కార్యకర్తలు


వేదికపై ఎంపీ కవిత సెల్ఫీ


వరద కాలువ వద్ద ప్రత్యేక పూజలు


ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రెడ్డి ఎంపీ బాల్క సుమన్ మాటామంతీ


కరీంనగర్ ఎమ్మెల్యే కమలాకర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు


ప్రభుత్వ విప్ కొప్పుల ఈశ్వర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే కోనప్ప

పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్యాయత్నం

గానుగుపహాడ్ (జనగామ రూరల్), న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన జనగామ జిల్లా గానుగుపహాడ్‌లో గురువారం చోటుచేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం.. ఎదునూరి గట్టయ్య, భాగమ్మ దంపతులకు నలుగురు కుమార్తెలు ఉన్నారు. తమకున్న నాలుగు ఎకరాల భూమిలో వివిధ పంటలు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. కుమార్తెల వివాహం కోసం మూడు ఎకరాల భూమిని అమ్మివేశారు. మిగిలిన ఎకరం భూమిలో పత్తి పంట సాగు చేపట్టారు. వివాహాల కోసం చేసిన అప్పులు ఓ వైపు, పత్తి పంట పెట్టుబడులకు చేతిలో చిల్లి గవ్వ లేకపోవడంతో జీవితంపై విరక్తి చెందిన ఎదునూరి గట్టయ్య బావి వద్ద ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన సమీప రైతులు, కుటుంబ సభ్యులు వైద్య చికిత్సల నిమిత్తం జనగామ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

ఇద్దరికి జైలు శిక్ష

సంగెం, న్యూస్‌టుడే: వరంగల్- నెక్కొండ ప్రధాన దారిలో తీగరాజుపల్లి వద్ద నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు చిక్కిన ముగ్గురిపై కేసు నమోదు చేసి గురువారం న్యాయస్థానంలో హాజరుపరిచారు. వరంగల్‌కు చెందిన మేడపల్లి రమేష్‌కు రూ. 1500 జరిమానా, 2 రోజుల జైలు శిక్ష విధించగా, కీర్తి రాజుకు రూ. 1000 , పస్తం కుమార్‌కు రూ. 1300 జరిమానాను జిల్లా న్యాయమూర్తి విధించినట్లు ఎస్సై దీపక్ తెలిపారు.

హర్యానా నుంచి వరంగల్‌కు..!



సుంకం చెల్లించని మద్యం దిగుమతి

విక్రయాలపై కొరవడిన నిఘా



వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే: ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకున్న సుంకం చెల్లించని మద్యం హర్యానా నుంచి వరంగల్‌కు దిగుమతి అవుతుంది. ఈ మద్యం సీసాలను వరంగల్ నగరంలో విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. ఎక్సైజ్‌శాఖ నిఘా ఏర్పాటు చేసినా ఫలితం కనిపించడంలేదనే విమర్శలున్నాయి. ఇలా రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతుంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే మద్యం సీసాలు తక్కువ ధరకు దొరకడంతో నిత్యం తాగే వారు ఎక్కువ మొత్తంలో కొనుగోళ్లు చేస్తున్నారు. బ్రాండెడ్ సీసాలు తక్కువ ధరకు లభించడంతో ఎక్కువ మంది వీటిని కొనుగోళ్లు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. గత నెలలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం వారు దాడులు చేసి భారీ మొత్తంలో సుంకం చెల్లించని మద్యం పట్టుకొని సరఫరా చేస్తున్న ఇద్దరిని అరెస్టు చేశారు. ఇటీవల సుబేదారి పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా కారులో మద్యం సరఫరా చేస్తూ ఒక వ్యక్తి పట్టుబడ్డాడు. పోలీసుల విచారణలో ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద మొత్తంలో మద్యం తీసుకొచ్చి విక్రయిస్తున్నారని తేలింది.

రైలు మార్గం ద్వారా రవాణా..

దేశ వ్యాప్తంగా వెళ్లు అనేక రైళ్లు వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్ల మీదుగా వెళ్తుంటాయి. ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడికి మద్యం రవాణా చేయడం సులువుగా ఉంటుంది. మహబూబాబాద్‌కు చెందిన వ్యక్తి హర్యానాలో ఉంటూ వారానికి రెండు సార్లు మద్యం సీసాలను రవాణా చేస్తుంటాడు. ఇక్కడ అతనికి సంబంధించిన ఏజెంట్స్ ఉంటారు. వారు వాటిని తీసుకొని పలు ప్రాంతాలలో విక్రయిస్తుంటారు. ప్రముఖ కంపెనీకి చెందిన మద్యం మన రాష్ట్రంలో రూ. 750 ఉంటే హర్యానాలో రూ. 250లకే దొరుకుతుంది. అక్కడ కొనుగోలు చేసిన వ్యక్తి అదనంగా రూ. 300 కలిపి ఇక్కడి వారికి రూ. 550 వరకు ఇక్రయిస్తాడు. ప్రతి సీసాపై రూ. 200 తక్కువగా రావడంతో పెట్టెకు రూ. 2400 వస్తుంది. ఇది మంచి ఆదాయ మార్గంగా మారింది. సీసాలను పెట్టెలలో ప్యాకింగ్ చేసి సాధారణ బోగీ మరుగుదొడ్ల సమీపంలో ఉంచుతారు. ఇక్కడ వాటిని తీసుకోవాల్సిన వ్యక్తికి ఫోన్ ద్వారా సమాచారం వస్తుంది. వెంటనే సదరు వ్యక్తి రైల్వేస్టేషన్‌కు వెళ్లి వాటిని తీసుకొస్తాడు. నగరంలో పలు ప్రాంతాలలో విక్రయిస్తాడు.

ఇతర ప్రాంతాలకు సరఫరా..

సుంకం చెల్లించని మద్యం ఇక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు కూడా సరఫరా చేస్తున్నారు. నగర శివారులోని గోదాం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు ప్రాంతాలకు మద్యం సరఫరా చేస్తున్నారు. కార్లలో ఉదయం వేళల్లో ఎవరికీ అనుమానం రాకుండా సరఫరా చేస్తున్నట్లు సమాచారం. దీనిపై నిఘా కొరవడంతో చాలాకాలంగా యథేచ్ఛగా రవాణా అవుతుంది. ఎక్సైజ్ అధికారులు గుడుంబా నియంత్రణపై దృష్టి పెట్టడంతో ఇలాంటి వాటిని పట్టించుకోవడంలేదనే విమర్శలున్నాయి.

ఇంటి వద్దకే మద్యం..

సుంకం చెల్లించని మద్యం సరఫరా చేసే వ్యక్తులు కోరిన వారి ఇంటికి కారులో తీసుకొచ్చి ఇస్తారు. శుభకార్యాలు జరిగినప్పుడు కూడా పెద్ద మొత్తంలో సరఫరా చేస్తుంటారు. కారులో మద్యం పెట్టెలను తీసుకొని ఎవరికీ అనుమానం రాకుండా ముందు ఓ మహిళాను కూర్చొబెడతారు. వాహనం నడుపుతున్న వ్యక్తి ఉంటాడు. వినియోగదారుడు చిరునామా చెప్పడంతో అక్కడికి వెళ్లి ఫోన్ చేస్తారు. సదరు వ్యక్తి అట్ట పెట్టెలో ఉన్న మద్యం డెలివరీ చేసి డబ్బులు తీసుకుంటాడు. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు ఇలా గుట్టు చప్పుడు కాకుండా సరఫరా చేస్తున్నారు. నగర శివారుల్లో షటర్‌ను అద్దెకు తీసుకొని ఈ దందా మొత్తం నడిపిస్తున్నారు. ఈ విషయం ఎక్సైజ్ శాఖలో పని చేస్తున్న కొంత మంది సిబ్బందికి తెలిసినప్పటికీ వారికి మామూళ్లు ఇచ్చి సంతృప్తి పరుస్తున్నారు. ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంలేదు.

కఠిన చర్యలు తీసుకుంటాం

– సురేష్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్

వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఎక్కడైనా సుంకం చెల్లించని మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం దీనిపై నిఘా పెట్టింది. వారిని పట్టుకొని కేసులు నమోదు చేస్తున్నాం. మరింత నిఘాను పెంచేలా చర్యలు తీసుకుంటాం. అవసరమైతే పీడీ యాక్టును కూడా నమోదు చేస్తాం. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే చర్యలను సమర్థించం. దాడులు చేసి పట్టుకుంటాం.

డెంగీ లక్షణాలతో యువకుడి మృతి



రమేష్

గూడూరు,న్యూస్‌టుడే: గూడూరు శివారు ఇప్పలతండాకు చెందిన ధరావత్ రమేష్(22) డెంగీ లక్షణాలతో గురువారం మృతిచెందినట్లు తండావాసులు తెలిపారు. ఇప్పల్‌తండాకు చెందిన మంగ్యా, తారి కొడుకు రమేష్ హమాలి పని చేస్తున్నాడు. జులై 31 నుంచి జ్వరం రావడంతో ముందుగా స్థానిక వైద్యులకు చూపించారు. జ్వరం తీవ్రం కావడంతో వెంటనే హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందినట్లు తండావాసులు తెలిపారు.

విషజ్వరంతో మహిళ మృతి

ఏటూరునాగారం, న్యూస్‌టుడే: ఏటూరునాగారంలోని క్రాస్‌రోడ్డుకు చెందిన నంగావత్ రాధ(40) అనే మహిళ జ్వరంతో బాధ పడుతూ బుధవారం రాత్రి వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రిలో మృతి చెందింది. మృతురాలి బంధువుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. రాధకు వారం రోజుల క్రితం జ్వరం వచ్చింది. భర్త సంగ్యా, కుటుంబ సభ్యులు స్థానిక సామాజిక ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. జ్వరం తగ్గకపోగా మరింత తీవ్రమైంది. దీంతో సామాజిక ఆసుపత్రి వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని చెప్పి ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు మూడు రోజుల పాటు చికిత్స చేసినా ఫలితం దక్కలేదు. జ్వరం మరింత తీవ్రమై మెదడుకు పట్టింది. పరిస్థితి విషమంగా మారి బుధవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో మృతి చెందింది.

గంజాయి స్వాధీనం



గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు

గిర్మాజీపేట, న్యూస్‌టుడే: వరంగల్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఓ ప్రయాణికుడి నుంచి రెండుకిలోల ఎండు గంజాయిని గురువారం ఇంతేజార్‌గంజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ రవికుమార్ కథనం ప్రకారం.. నర్సంపేట నుంచి హన్మకొండకు వస్తున్న బస్సులో మహారాష్ట్రలోని వర్ధా జిల్లా హింగన్‌గాడ్ గ్రామానికి చెందిన మిర్జా ఖలీం అక్తర్(45) అనే వ్యక్తి రెండుకిలోల గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నాడు. పక్కా సమాచారం మేరకు వరంగల్ బస్టాండ్‌లో పోలీసులు కాపుకాసి తనిఖీ చేశారు. అక్తర్ నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

న్యూడెమోక్రసీ దళసభ్యుడి లొంగుబాటు



వీరారెడ్డి లొంగుబాటును చూపుతున్న సీఐ రమేష్‌నాయక్

కొత్తగూడ, న్యూస్‌టుడే: న్యూడెమోక్రసీ రాయల వర్గానికి చెందిన దళసభ్యుడు మోతె వీరారెడ్డి గురువారం లొంగిపోయినట్లు గూడూరు సర్కిల్ సీఐ రమేష్‌నాయక్ పేర్కొన్నారు. కొత్తగూడ పోలీసుస్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ.. వరంగల్‌రూరల్ జిల్లా నర్సంపేట సమీపంలోని మహేశ్వరం గ్రామానికి చెందిన మోతె వీరారెడ్డి తన సోదరులతో భూతగాదాలు ఏర్పడడంతో ఆ సమస్యను పరిష్కరించుకునేందుకు సుమారు పదిహేనేళ్ల కిందట న్యూడెమోక్రసీ దళాన్ని ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. భూసమస్య పరిష్కారం కాకపోవడంతో అదే దళంలో దళసభ్యుడిగా చేరినట్లు చెప్పారు. ప్రస్తుతం వీరారెడ్డి న్యూడెమోక్రసీ రాయలవర్గంలోని పుల్లన్న దళసభ్యుడిగా కొనసాగినట్లు తెలిపారు. పదిహేనేళ్లు గడిచిన తన భూసమస్య పరిష్కారం కాకపోవడంతో పార్టీపై విరక్తి చెంది లొంగిపోయినట్లు చెప్పారు. ఇతనిపై ఎలాంటి కేసులు లేకపోవడంతో బైండోవర్ చేసి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో కొత్తగూడ, గంగారం ఎస్‌ఐలు సతీష్, బాలకృష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


తల్లి మందలించిందని కూతురు ఆత్మహత్య



మృతి చెందిన అఖిల

మహబూబాబాద్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని మిస్త్రీ కాలనీకి చెందిన జాటోతు అఖిల(14) పాఠశాలకు వెళ్లమని తల్లి మందలించినందుకు మనస్థాపానికి గురై బుధవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు పట్టణ ఎస్సై కమలాకర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మిస్త్రీ కాలనీకి చెందిన జాటోతు అఖిల స్థానిక కంకరబోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. వారం రోజుల నుంచి కడుపు నొప్పితో బాధపడుతున్న అఖిల రెండు రోజుల నుంచి పాఠశాలకు వెళ్లడం లేదు. చేతిలో డబ్బులు లేకపోవడంతో ఆసుపత్రికి తీసుకెళ్లలేదు. గురువారం ఆసుపత్రికి తీసుకెళ్తాను పాఠశాలకు వెళ్లమని బుధవారం ఇంటివద్ద ఉన్న కూతురును మందలించింది. దీంతో మనస్తాపానికి గురైన ఆ విద్యార్థినీ పురుగుల మందు తాగడంతో ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకురాగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై పేర్కొన్నారు. విద్యార్థిని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

గ్రామస్థుల చేతిలో కొండచిలువ హతం



రామన్నగూడెం(నెల్లికుదురు), న్యూస్‌టుడే: మేకను పట్టడానికి గ్రామంలోకి వచ్చిన కొండ చిలువ గ్రామస్థుల చేతిలో హతమైన ఘటన మండలంలోని రామన్నగూడెంలో గురువారం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ఎ. సోమయ్య అనే రైతుకు చెందిన మేకను స్థానిక బొడ్రాయి సమీపంలో కొండ చిలువ పట్టగా దానిని గమనించిన స్థానికులు కర్రలతో కొట్టి కొండ చిలువను హతం చేశారు. అటవీశాఖ అధికారులు స్పందించి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



ఇది జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన బయోమెట్రిక్ యంత్రం. పట్టణంలో ఇంటర్నెట్ సౌకర్యానికి ఎలాంటి కొదవలేదు. అయినా ఈ యంత్రం పనిచేయడం లేదు. ఎందుకని ఆరాతీస్తే ఎవరూ సరైన సమాధానం చెప్పటం లేదు. ఇక్కడ పనిచేసే కొంత మంది పని చేయకుండా చేసినట్లుగా తెలిసింది. అయినా ఉన్నతాధికారులెవ్వరూ పట్టించుకోవడం లేదు. రూ.10 వేలకు పైగా ఖర్చుచేసి ఏర్పాటు చేసిన యంత్రం గోడకు వేలాడదీసిన దిష్టిబొమ్మలా మారింది.

బయోమెట్రిక్‌కు.. బై బై..



- ఆరోగ్య కేంద్రాల్లో పనిచేయని యంత్రాలు
- పనిచేసిన చోట వేలిముద్రవేసి బయటకు..
- గాడి తప్పుతున్న హాజరు విధానం



పనిచేయని బయోమెట్రిక్ యంత్రాలు

వరంగల్ అర్బన్	5
వరంగల్ రూరల్	7
జనగామ	3
జయశంకర్	4
మహబూబాబాద్	3

న్యూస్‌టుడే, భూపాలపల్లి టౌన్, శివనగర్

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసిన బయోమెట్రిక్ హాజరు విధానం సక్రమంగా అమలు కావడం లేదు. ఈ విషయం తెలిసినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా హాజరు విధానం అదుపు తప్పుతోంది. చాలా మంది వైద్యులు, సిబ్బంది సకాలంలో రావడం లేదు. వివిధ ఆరోగ్య కార్యక్రమాల శిక్షణ, అమలు పేరిట ఆలస్యంగా వస్తున్నారు. ఒక వేళ వచ్చినా వెంటనే వెళ్లిపోతున్నారు. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, జనగామ జిల్లాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో బయోమెట్రిక్ హాజరు విధానం అమలుపై 'న్యూస్‌టుడే' జరిపిన పరిశీలనలో అనేక వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి.

చాలాచోట్ల పని చేయట్లే..!

పీహెచ్‌సీల్లో ఏడాది క్రితం ప్రభుత్వం బయోమెట్రిక్(వేలి ముద్రలతో కూడిన హాజరు)ను అమల్లోకి తెచ్చింది. వైద్యులు, సిబ్బంది గైర్హాజరును నివారించడానికి ఏర్పాటు చేసిన ఈ విధానం చాలా దవాఖానాల్లో సరిగా అమలు కావడం లేదు. అయిదు జిల్లాల్లోని 77 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. ఒక్కో ఆసుపత్రిలో సుమారు రూ.10వేలకు పైగా ఖర్చుచేసి ఆయా జిల్లాల కలెక్టర్ల పర్యవేక్షణలో బయోమెట్రిక్ యంత్రాలను పెట్టారు. వాటికి కంప్యూటర్ అనుసంధానం చేయడం ద్వారా జిల్లా కేంద్రంలోని వైద్యఆరోగ్యశాఖ అధికారులు, కలెక్టర్ కార్యాలయంలో పర్యవేక్షించే విధంగా ఏర్పాటు చేశారు. ప్రైవేటు ఏజన్సీల ద్వారా పెట్టిన ఈ యంత్రాలు చాలా చోట్ల పని చేయడంలేదు. పని చేసిన చోట్ల ఇంటర్నెట్, విద్యుత్తు వసతి లేవు. మరి కొన్ని చోట్ల కంప్యూటర్లు పనిచేయడం లేదు. ఇలా దాదాపు సగానికిపైగా ఉత్సవ విగ్రహాలుగా ఉన్నాయి.



పాలకుర్తి పీహెచ్‌సీలో బయోమెట్రిక్ యంత్రాన్ని కంప్యూటర్‌కు అనుసంధానం చేసిన దృశ్యం

పరిశీలించేది ఎవరు?

బయోమెట్రిక్ పని చేయని చోట పక్కన పెడితే పని చేసే చోట వీటిని సరిగా పరిశీలించే వారే కరవయ్యారు. ఉదయం విధులకు హాజరైనపుడు, సాయంత్రం తిరిగి ఇంటికి వెళ్లే ముందు ఈ యంత్రంలో వేలిముద్రలు వేయాలి. హాజరు విధానాన్ని పరిశీలించే ఉద్యోగులకు జీతాల చెల్లింపులు చేయాలి. నెలలో మూడు రోజులు విధులకు ఆలస్యంగా వచ్చినా, సమయం కంటే ముందుగా వెళ్లినా ఒక రోజు జీతంలో కోత పెట్టాలి. కానీ చాలా చోట్ల బయోమెట్రిక్ హాజరు శాతాన్ని పరిశీలించడం లేదు. ఉదయం 10 గంటల తర్వాత వచ్చినా, సాయంత్రం 4 గంటల కంటే ముందే ఇంటికి వెళ్లిపోతున్నా పట్టించుకునే నాథుడే కరవయ్యాడు. వాస్తవంగా క్రమం తప్పకుండా బయోమెట్రిక్ హాజరును పరిశీలించాలి. తరచూ ఆలస్యంగా వచ్చిన వారిని నెలవారి సమావేశాల్లో హెచ్చరించాలి. పనితీరు అంచనా వేయాలి. ఇవన్నీ ఏ అధికారి పట్టించుకోవడం లేదు. ఈ విషయంపై ఉమ్మడి జిల్లాల వైద్యాధికారులను 'న్యూస్‌టుడే' ప్రతినిధులు వివరణ కోరగా రోజు వారీగా మీజిల్స్, రూబెల్లా, డీవార్మింగ్ కార్యక్రమాల శిక్షణ అమలుపై ఎక్కువ దృష్టిపెడుతున్నామని, ఇంత కాలం పట్టించుకోలేదన్నారు. ఇకపై దృష్టిపెడతామని చెబుతున్నారు.

కారణాలు అనేకం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అనుకున్న విధంగా బయోమెట్రిక్ విధానం అమలు కాకపోవడానికి అధికారులు కారణాలు అనేకం చెబుతున్నా.. అసలు కారణాలు వేరే ఉన్నాయి. పీహెచ్‌సీలకు వైద్యులు, ఇతర పారామెడికల్ సిబ్బంది ప్రతిరోజు వెళ్లడం లేదు. వరంగల్ నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. బయోమెట్రిక్ సక్రమంగా నడిస్తే దొరికిపోతారు. కాబట్టి చాలా వరకు అవి నడవకుండా చేస్తున్నారని తెలిసింది. కారణాలు అడిగితే కంప్యూటర్ పాడైంది. ఇంటర్నెట్ లేదు అంటున్నారు.

ఆయా జిల్లాల్లో పరిస్థితి..

- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. ఏడు కేంద్రాల్లో పనిచేయడం లేదు. మంగపేట, చుంచుపల్లి ఆరోగ్య కేంద్రాల్లో పనిచేయడం లేదు. కారణం ఇంటర్నెట్ లేకపోవడమంటున్నారు.
- వరంగల్ అర్బన్ జిల్లాలో 11 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 12 పట్టణ ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. 3 పీహెచ్‌సీల్లో బయోమెట్రిక్ అమలు కావడంలేదు. వంగర, ధర్మసాగర్, ఐనవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఇంటర్నెట్ లేక పనిచేయడం లేదని చెబుతున్నారు. అలాగే వరంగల్ నగరంలోని రెండు పట్టణ కేంద్రాల్లోనూ పనిచేయడంలేదు.
- వరంగల్ రూరల్ జిల్లాలో 17 పీహెచ్‌సీలు ఉన్నాయి. ఏడు కేంద్రాలలో పనిచేయడంలేదు. ఇంటర్నెట్‌లేకపోవడం, కంప్యూటర్లు మరమ్మతులకు రావడం వంటి కారణాల వల్ల పనిచేయడం లేదని వైద్యులు చెబుతున్నారు.
- జనగామ జిల్లాలో 12 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుండగా.. మూడింటిలో పనిచేయడం లేదు. పాలకుర్తి పీహెచ్‌సీలో పనిచేయడంలేదు. అప్పుడప్పుడు పనిచేసినా వైద్యులు, సిబ్బంది హాజరువేసుకొని వెళ్తుంటారని స్థానికులు చెబుతున్నారు.
- మహబూబాబాద్ జిల్లాలో 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా.. మూడు చోట్ల ఇవి పనిచేయడంలేదు. కొత్తగూడ, గంగారం, కోమట్లగూడెం పీహెచ్‌సీలలో ఇంటర్నెట్ లేక పనిచేయడం లేదని చెబుతున్నారు.



జనగామ జిల్లా పాలకుర్తిలో వైద్యుల కోసం ఎదురుచూస్తున్న రోగులు

సక్రమంగా అమలయ్యేలా చూస్తాం

–డాక్టరు హరీష్‌రాజ్, వరంగల్ అర్బన్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో బయోమెట్రిక్ సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటాను. కొన్ని పీహెచ్‌సీలలో మాత్రమే సాంకేతిక సమస్యలతో పనిచేయడంలేదు. వాటి మరమ్మతుల కోసం ఇప్పటికే సంబంధిత అధికారులకు సమాచారం అందించాం. అన్ని పనిచేసేలా చూస్తాను. ఇకపై ప్రతినెల మానిటరింగ్ చేసి సక్రమంగా అమలయ్యేలా చూస్తాను.

ఆడపిల్లలపై వివక్ష తగదు

దౌలత్‌నగర్(పర్వతగిరి), న్యూస్‌టుడే: ఆడపిల్లల పట్ల వివక్ష తగదని వర్ధన్నపేట సీడీపీవో ఎన్.కళాకుమారి అన్నారు. 'అమ్మాయని అమ్మేశారా?' శీర్షిక గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి విచారణ చేపట్టారు. వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి మండలం దౌలత్‌నగర్ గ్రామ శివారు భూక్య తండాల్లో డీసీవో (జిల్లా బాలల సంరక్షణ అధికారి) మహేందర్‌రెడ్డితో కలిసి సీడీపీవో కళాకుమారి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా బాధితురాలితో మాట్లాడారు. ఏ ఆస్పత్రికి వెళ్లారు? ఎక్కడ ప్రసవించారు? నొప్పులు వస్తే 108 వాహనానికి ఎందుకు సమాచారం ఇవ్వలేదు? పుట్టిన బిడ్డను అమ్మేశారా? అంటూ పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేశారు. పశువుల పాకలో పనిచేస్తుండగా ఎద్దు తన్నడంతో కడుపు భాగంలో గాయమైందని, వెంటనే రెడ్లవాడకు వెళ్లి, అక్కడి నుంచి ఆటోలో నెక్కొండకు, అక్కడి నుంచి రైలులో మహబూబాబాద్‌కు చేరుకున్నామని తెలిపారు. మహబూబాబాద్‌లో ప్రైవేటు ఆస్పత్రికి వెళ్తుతుండగా దారిలోనే ప్రసవమైందని, మృత శిశవు జన్మించినట్లు తెలిపారు. బాలింతతో పాటు తండావాసుల నుంచి వివరాలు సేకరించారు. అనంతరం తండావాసులకు సీడీపీవో కళాకుమారి డీసీవో మహేందర్‌రెడ్డి అవగాహన కల్పించారు.



తండాలో విచారణ చేస్తున్న అధికారులు

మిషన్ భగీరథ పనులు వేగవంతం చేయాలి

భూపాలపల్లి టౌన్, న్యూస్‌టుడే: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మిషన్ భగీరథ పనులు వేగవంతం చేసి సకాలంలో ఇంటింటికీ నల్లాల ద్వారా తాగునీరు అందించాలని జయశంకర్ జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి అధికారులను ఆదేశించారు. గురువారం భూపాలపల్లిలోని కలెక్టరేట్ కార్యాలయంలో మిషన్ భగీరథ పనులపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ పనులకు కావాల్సిన ముడిసరకు నాణ్యత, ధరలు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. పనులకు సంబంధించి గ్రామాల వారీగా ఒక కమిటీని ఎన్నుకోవాలన్నారు. కమిటీలో సర్పంచి, వార్డుసభ్యులు ఉండేలా చూడాలన్నారు. మీరంతా వారికి సలహాలు ఇస్తూ పనులు త్వరగా పూర్తి అయ్యే విధంగా పాటుపడాలన్నారు. సమీక్షలో జిల్లా పంచాయతీ అధికారి వి.చంద్రమౌళి, భూగర్భజల వనరుల శాఖ ఈఈ ఆనంద్‌కుమార్, ఈఈ రాజేంద్రన్, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ నిర్మల తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జయశంకర్ జిల్లా కలెక్టర్ మురళి

జనరల్ స్టడీస్
భారతదేశ చరిత్ర



★ స్వామి వివేకానందుడు 'అన్ని జాతుల్లో ఉన్న పేదలే నేను విశ్వసించే ఏకైక దైవం' అని పేర్కొన్నారు.
★ 1893 లో అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్యక్రమంలో స్వామి వివేకానంద హిందూ మత గొప్పతనం గురించి ప్రసంగించారు.

ప్రతిభ

'సతి' విధానాన్ని రద్దు చేసింది ఎవరు..?

సాంఘిక, మత సంస్కరణలు ఉద్యమాలు



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

1. 1828 లో బ్రహ్మసమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) దయానంద సరస్వతి
2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్
4) రాజా రామమోహన్‌రాయ్

2. బ్రహ్మ సమాజానికి కార్యదర్శిగా పని చేసిన వ్యక్తి ఎవరు?
1) కేశవ చంద్రసేన్ 2) రామచంద్ర విద్యావాగీష్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) తారాచంద్

3. రాజా రామమోహన్‌రాయ్ కృషి ఫలితంగా 1829 లో సతి విధానాన్ని రద్దు చేసింది ఎవరు?
1) విలియం జోన్స్ 2) విలియం స్లీమెన్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ డల్హౌసీ

4. రాయ్ జీవిత కథను రాసింది ఎవరు?
1) సోఫియా డాబ్సన్ కొలెట్ 2) విలియం డిగ్బీ
3) హెన్రీ డెరోజియో 4) తారాచంద్

5. బ్రహ్మధర్మం అనే గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) ద్వారకానాథ్ ఠాగూర్
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

6. 1872 లో స్వదేశస్తుల వివాహ చట్టం రావడానికి కృషి చేసిన భారతీయుడు ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) కేశవ చంద్రసేన్
3) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
4) రామచంద్ర విద్యావాగీష్

7. భారతదేశంలో తొలి కార్మిక పత్రిక 'శ్రమజీవి'ని ఎవరు స్థాపించారు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) ఆత్మారాం పాండురంగ
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

8. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కృషి ఫలితంగా చేసిన చట్టం?
1) సతి రద్దు చట్టం
2) బాల్య వివాహాల నిషేధ చట్టం
3) నరబలి రద్దు చట్టం
4) వితంతు పునర్వివాహ చట్టం

9. భారతదేశంలో తొలి వితంతు పునర్వివాహం 1856 లో ఏ నగరంలో జరిగింది?
1) రాజమండ్రి 2) కాకినాడ 3) కలకత్తా 4) బొంబాయి

10. దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించింది ఎవరు?
1) ఆత్మారాం పాండురంగ 2) ఎం.జి. రనడే
3) ఆర్.జి. భండార్కర్ 4) పండిత రమాబాయి

11. 1873 లో సాధారణ ధర్మసభను స్థాపించింది ఎవరు?
1) ఆనందమోహన్ బోస్ 2) కేశవ చంద్రసేన్
3) బాబూ శశిపాద బెనర్జీ 4) శివనాథశాస్త్రి

12. సులభ్ సమాచార్ పత్రికను నడిపింది ఎవరు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

13. వితంతు వివేకం, బెంగాల్ చరిత్ర లాంటి గ్రంథాలను రచించింది ఎవరు?
1) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
2) రాజా రామమోహన్‌రాయ్
3) కేశవ చంద్రసేన్ 4) శశిపాద బెనర్జీ

14. దేవదాసీ వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసింది ఎవరు?
1) కేశవ చంద్రసేన్
2) రఘుపతి వెంకటరత్నం నాయుడు
3) కందుకూరి వీరేశలింగం 4) సత్యమూర్తి

15. బొంబాయిలో 'శారదాసదన్'ను స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే
2) పండిత రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) ఉన్నవ లక్ష్మీబాయమ్మ

16. 'లోకహితవాది'గా పేరొందిన వ్యక్తి ఎవరు?
1) రఘుపతి వెంకటరత్నం 2) రఘుపతి వెంకయ్య
3) కందుకూరి వీరేశలింగం
4) గోపాల్ హరిదేశ్‌ముఖ్

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

17. కిందివారిలో విభిన్నమైన వారిని గుర్తించండి.
1) డి.కె. కార్వే 2) ఆత్మారాం పాండురంగ
3) ఎం.జి. రనడే 4) ఆర్.జి. భండార్కర్

18. 'వేదాలకు మరలండి' అనే నినాదాన్ని ఇచ్చినవారు?
1) స్వామి వివేకానంద 2) స్వామి విరజానంద
3) స్వామి దయానంద 4) రాజా రామమోహన్‌రాయ్

19. దయానంద సరస్వతికి సంబంధించి సరికానిది ఏది?
1) సత్యార్థ ప్రకాశిక గ్రంథాన్ని రచించారు
2) సాంఘిక శుద్ధి ఉద్యమాన్ని నడిపారు
3) బోధనలు హిందీలో, రచనలు సంస్కృతంలో సాగాయి
4) అన్నీ సరైనవే

20. ఆర్య సమాజ గురుకులశాఖ ప్రధాన కేంద్రం ఏది?
1) కేదారినాథ్ 2) హరిద్వార్
3) లాహోర్ 4) గంగోత్రి

21. దయానందుడి అనంతరం ఆర్య సమాజాన్ని నడిపింది, నాయకత్వం వహించింది ఎవరు?
1) లాలా లజపతిరాయ్ 2) లాలా హంసరాజ్
3) స్వామి విరజానంద 4) స్వామి శ్రద్ధానంద

22. 'పురోహితులు మహా అపవిత్రులు, పండితులు పురోహితుల కన్నా భ్రష్టులు, అజ్ఞానులు' అన్నదెవరు?
1) స్వామి శ్రద్ధానంద 2) లాలా లజపతిరాయ్
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎం.జి. రనడే

23. దయానంద్ ఆంగ్లో వైదిక కళాశాలను ఎక్కడ స్థాపించారు?
1) హరిద్వార్ 2) లాహోర్
3) పెషావర్ 4) అడయార్

24. 'నదులన్నీ సముద్రంలో కలిసినట్లే, మతాలన్నీ భగవంతుడిలో విలీనమవుతాయి' అన్నదెవరు?
1) స్వామి దయానంద 2) స్వామి వివేకానంద
3) రామకృష్ణ పరమహంస 4) అనిబిసెంట్

25. 'ప్రబుద్ధ భారత్' అనే ఆంగ్ల పత్రికను నిర్వహించింది ఎవరు?
1) స్వామి వివేకానంద 2) రామకృష్ణ పరమహంస
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కేశవ చంద్రసేన్

26. 1878 లో సాధారణ బ్రహ్మ సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) శివనాథశాస్త్రి 2) ఆనంద్‌మోహన్ బోస్
3) 1, 2 4) ఎవరూ కాదు

27. 1875 లో అమెరికాలోని ఏ నగరంలో దివ్యజ్ఞాన సమాజాన్ని స్థాపించారు?
1) శాన్‌ఫ్రాన్సిస్కో 2) వాషింగ్టన్
3) న్యూయార్క్ 4) మిసిసిపి

28. అలీఘర్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
2) నవాబ్ అబ్దుల్ లతీఫ్
3) ధర్మనిజామి 4) షరియతుల్లా

29. 'సుందర భారత వధువుకు హిందువులు, ముస్లింలు రెండు కన్నుల లాంటి వారు' అన్నదెవరు?
1) జిన్నా 2) సయ్యద్ అహ్మద్‌ఖాన్
3) మహ్మద్ ఇక్బాల్ 4) మౌలానా అబ్దుల్ కలాం

30. నామ్‌ధారీ ఉద్యమానికి నాయకుడు ఎవరు?
1) భాయి దయాల్‌సింగ్ 2) భాయి దర్బార్‌సింగ్
3) భాయి రాంసింగ్ 4) భాయి సుందర్‌సింగ్

31. ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించిందెవరు?
1) పి. త్యాగరాయ చెట్టి 2) జ్యోతిరావు పూలే
3) రామస్వామి నాయకర్ 4) అంబేద్కర్

32. 'ఒకే మతం, ఒకే కులం, ఒకే దైవం' అనే విధానాన్ని ప్రచారం చేసింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) స్వామి దయానంద సరస్వతి
3) స్వామి వివేకానంద 4) ఎవరూ కాదు

33. 1924 లో వైకోం సత్యాగ్రహాన్ని నిర్వహించింది?
1) అంబేద్కర్ 2) జ్యోతిరావు పూలే
3) నారాయణగురు
4) పెరియార్ రామస్వామి నాయకర్

34. 'గులాంగిరి' గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) బి.ఆర్. అంబేద్కర్
3) భాగ్యరెడ్డి వర్మ 4) ఓంప్రకాశ్ వాల్మీకి

35. 1848 లో తొలి బాలికా పాఠశాలను ఎక్కడ ప్రారంభించారు?
1) రాజమండ్రి 2) ధవళేశ్వరం
3) బొంబాయి 4) పుణె

36. 'తహరీబ్ ఉల్ అఖ్లాక్' అనే పత్రికను ఎవరు నిర్వహించారు?
1) నవాబ్ అబ్దుల్ లతీఫ్ 2) థియోడర్ బెక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) సయ్యద్ అహ్మద్‌ఖాన్

37. 'నేను సోషలిస్ట్‌'ని అని ప్రకటించుకున్న తొలి భారతీయుడు ఎవరు?
1) ఎం.ఎన్. రాయ్ 2) జయప్రకాశ్ నారాయణ్
3) స్వామి వివేకానంద 4) సుభాష్ చంద్రబోస్

38. రహస్య సిద్ధాంతం అనే గ్రంథాన్ని రచించింది?
1) అనిబిసెంట్ 2) జిడ్డు కృష్ణమూర్తి
3) జి.ఎస్. అరుండేల్ 4) మేడం బ్లావెట్‌స్కీ

39. వేద సమాజాన్ని దక్షిణ భారత బ్రహ్మ సమాజంగా రూపొందించింది ఎవరు?
1) మన్నవ బుచ్చయ్య పంతులు
2) కందుకూరి వీరేశలింగం
3) శ్రీధరనాయుడు 4) దేశిరాజు పెదబాపయ్య

40. అకాలీదళ్‌ను ఎప్పుడు స్థాపించారు?
1) 1910 2) 1920 3) 1924 4) 1930

41. సమాధులు, శ్మశానాలను ధ్వంసం చేస్తూ, కసాయి వారిని హత్య చేసిన సిక్కు ఉద్యమం ఏది?
1) నామ్‌ధారీ 2) నిరంకారీ 3) కూకా 4) అకాలీదళ్

42. 1888 లో బొంబాయిలో మహాత్మ బిరుదుతో సత్కారం అందుకున్న వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) జ్యోతిరావు పూలే
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎవరూ కాదు

43. 'కుడి అరసు' అనే వారపత్రికను నడిపింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) రామస్వామి నాయకర్
3) నారాయణ గురు 4) అంబేద్కర్

44. 1901 లో కోరేగావ్ రైల్వేస్టేషన్‌లో కులవివక్ష ఎదుర్కొన్న వ్యక్తి ఎవరు?
1) అంబేద్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) భాగ్యరెడ్డి వర్మ

45. 'జుఠాన్' అనే పేరుతో ఆత్మకథను రాసుకున్నది ఎవరు?
1) అంబేద్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) రామస్వామి నాయకర్

46. 1944 లో ద్రవిడ కజగం (DK) పార్టీని స్థాపించింది?
1) రామస్వామి నాయకర్ 2) అన్నాదురై
3) కరుణానిధి 4) పి. త్యాగరాయ చెట్టి

47. కులప్రసక్తి లేని దేవాలయాలను నిర్మించింది ఎవరు?
1) రామస్వామి నాయకర్ 2) రామానుజాచార్యులు
3) రామానందుడు 4) నారాయణ గురు

48. 'శ్రామిక కులాలైన శూద్రులు, అంటరాని కులాలైన అతి శూద్రులు కలిసి పోరాడితేనే కుల వివక్ష పోతుంది' అన్నదెవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేద్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) బాతుల వెంకట్రావ్

49. 1873 లో సత్యశోధక సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేద్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) నారాయణ గురు

50. 1903 లో 'నారాయణ ధర్మ పరిపాలనా యోగం' సంస్థను స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్
4) స్వామి దయానంద సరస్వతి

51. ఎగువ కులంలో సంస్కరణోద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్ 4) అంబేద్కర్

52. ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించింది ఎవరు?
1) అంబేద్కర్ 2) సుభాష్ చంద్రబోస్
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) లార్డ్ అట్లీ

53. రాజా రామమోహన్‌రాయ్ మరణానంతరం ఎవరి ఆర్థిక సహకారంతో బ్రహ్మ సమాజాన్ని నిర్వహించారు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) రామచంద్ర విద్యావాగీష్ 4) ద్వారకనాథ్ ఠాగూర్

54. 1929 నాటి శారదా చట్టం ప్రకారం బాలికలు, బాలుర వివాహ వయసెంత?
1) 12, 14 2) 14, 16 3) 18, 21 4) 10, 12

55. పాట్నా, కలకత్తాల్లో ముస్లిం పాఠశాలలు (మదరస్సాలు) స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే 2) రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) రోకియా సఖావత్

56. యంగ్ బెంగాల్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) హెన్రీ డెరోజియో 2) రాజా రామమోహన్‌రాయ్
3) డేవిడ్ హేర్ 4) అలెగ్జాండర్ డఫ్

57. కింది అంశాలను జతపరచండి.
i) సంవాద కౌముది a) కేశవ చంద్రసేన్
ii) సులభ్ సమాచార్ b) రాజా రామమోహన్‌రాయ్
iii) తత్వబోధిని c) రఘుపతి వెంకటరత్నం
iv) బ్రహ్మ ప్రకాశిక d) దేవేంద్రనాథ్ ఠాగూర్
1) i-a, ii-b, iii-c, iv-d 2) i-b, ii-a, iii-d, iv-c
3) i-d, ii-c, iii-b, iv-a 4) i-c, ii-d, iii-a, iv-b

58. సంగత్‌సభ (సంగీత సభ)ను ప్రారంభించింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) దేవేంద్రనాథ ఠాగూర్ 3) కేశవ చంద్రసేన్
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

జవాబులు

1-4	13-1	25-1	37-3	49-1
2-4	14-2	26-3	38-4	50-2
3-3	15-2	27-3	39-3	51-2
4-1	16-4	28-1	40-2	52-1
5-1	17-1	29-2	41-3	53-4
6-2	18-3	30-3	42-2	54-2
7-1	19-2	31-3	43-2	55-4
8-4	20-2	32-4	44-1	56-1
9-3	21-4	33-4	45-2	57-2
10-2	22-3	34-1	46-2	58-3.
11-3	23-2	35-4	47-4	
12-2	24-3	36-4	48-1	

1. Recently State-owned oil firms IOC, BPCL and HPCL signed an agreement to jointly set up the world's largest refinery and petrochemical complex in:
a) Maharashtra b) Gujarat
c) Rajasthan d) Karnataka

2. Recently in an attempt to reduce the number of deaths of endangered wildlife in Thar Desert, new "rescue wards" have come up in the far-flung rural areas of Jodhpur. Thar Desert does not lie in:
a) Gujarat b) Haryana
c) Madhya Pradesh d) Punjab

3. Recently Reserve Bank of India has put which bank under prompt corrective action (PCA) due to a sharp increase in bad loans?
a) Union Bank of India
b) Central Bank of India
c) United Bank of India d) IDBI Bank

4. Recently India has decided for the first time to place a dedicated cell to promote investments of which country in India?
a) Canada b) USA
c) Australia d) Russia

5. The National Physical Laboratory (NPL), part of the Council of Scientific & Industrial Research and the only agency in India that is authorised to maintain Indian Standard Time (IST). It is located in:
a) Mumbai b) Allahabad
c) New Delhi d) Kolkata

6. Recently a team of experts at the Indian Institute of Technology - Kharagpur has fashioned a hybrid material based on silk protein called:
a) Silk Lyptonn b) Silk Fibroin
c) Silk Ranyon d) Silk Tinyton

7. Recently the Ministry of Health and Family Welfare has launched 'IDCF' in order to intensify efforts to reduce child deaths due to:
a) Diphtheria b) Tuberculosis
c) Diarrhoea d) Tetanus

8. Who has been appointed as India's ambassador to the European Union (EU) in June 2017?



a) Gaitri Issar Kumar
b) Ajit Vinayak Gupte
c) Reenat Sandhu
d) Ranjan Deepak

9. The government is set to roll out the 'Mission Parivar Vikas' programme to improve family planning services in how many districts of India?
a) 56 b) 78 c) 104 d) 146

10. Name the 1st Indian woman who has been elected as member of International Tribunal for the Law of the Sea (ITLOS)?
a) Sumedha Puri b) Anandita Razdan
c) Koel Agrahari d) Neeru Chadha

11. Recently Anglo American's diamond unit De Beers launched the world's largest diamond exploration vessel off the coast of:
a) South Africa b) Chile
c) Namibia d) Egypt

12. Recently the Asian Infrastructure Investment Bank (AIIB) approved it's first-ever equity investment, worth .... to catalyze private capital for infrastructure projects in India.
a) $ 70 million b) $110 million
c) $150 million d) $230 million

13. Who was the first Indian woman driver competed in one of the highest classes of Formula racing in the country at the upcoming JK Tyre-FMSCI National racing championship?



a) Radha Menon b) Aprajita Sehgal
c) Mira Erda d) Ritu Das

★ Which among the following space organizations revealed 10 new rocky, Earth-sized planets that could potentially have liquid water and support life in June 2017? ***Ans: c***
a) Indian Space Research Organisation (ISRO)
b) Japan Aerospace Exploration Agency (JAXA)
c) National Aeronautics and Space Administration (NASA)
d) Russian Federal Space Agency (RFSA)

ప్రతిభ

Tiger State of India is...

14. According to the study by UK-based Money Super Market what is the present rank of India in survey of nations with the lowest global environmental impact?
a) 34th b) 46th c) 57th d) 75th

15. Who is not among the three countries that will participate in Malabar 2017, a joint mid-summer exercise aimed at addressing shared threats to maritime security in the Indo-Asia Pacific region?
a) Japan b) USA
c) Indonesia d) India

16. David Grossman has won the Man Booker International Prize for his novel "A Horse walks into a bar". David Grossman belongs to:



a) Uganda
b) Canada
c) Australia d) Israel

17. Recently the government, through a notification amending a prevention of money laundering law, has made it mandatory to provide Aadhaar to open a bank account and to conduct a transaction of .... or more.
a) Rs.20,000 b) Rs.50,000
c) Rs.1,00,000 d) Rs.2,50,000

18. According to Environment Minister Dr. Harsh Vardhan, India is committed to achieve Land Degradation Neutrality by the year:
a) 2020 b) 2025 c) 2030 d) 2050

19. Recently which of the following country ratified automatic exchange of financial account information with India and 40 other jurisdictions to facilitate immediate sharing of details on suspected black money?
a) Belarus b) Switzerland
c) Russia d) USA

20. In order to boost G&J sector in the region Gem & Jewellery Training Institute, a first of its kind in Southern India is to be set up in:
a) Kochi b) Palakkad
c) Udupi d) Mangalore

21. In an attempt to keep India's regional navigation satellite system fully operational, ISRO is preparing to launch a back-up for IRNSS-1A, one of the seven satellites in the constellation. What is the name of its regional navigation satellite system?
a) GAGAN b) NavIC
c) Galileo d) None of the above

22. Recently which of the following countries's scientists have found that using blue-green algae and light to trigger photosynthesis could help treat cardiac disease, the top cause of death globally?
a) Japan b) Germany
c) USA d) China

23. Recently P.N.Bhagwati passed away. He was the:
a) Former Chief Election Commissioner of India
b) Former Chief Justice of India
c) Former Indian cricket test team captain
d) First Chief Information Commissioner of India

Current Affairs

24. Gorkha Janmukti Morcha has been in the news, because it has been campaigns for the creation of a separate state Gorkhaland within India, out of districts in the north of which of the following states of India?
a) Tamil Nadu b) West Bengal
c) Uttar Pradesh d) Madhya Pradesh

25. Dr. Mahesh Sharma, Minister of State (Independent charge) for Culture & Tourism launched the implementation of the ''National Mission on Cultural Mapping of India' at:
a) Mathura, Uttar Pradesh
b) Chitradurga, Karnataka
c) Tiruchirapalli, Tamil Nadu
d) Kurnool, Andhra Pradesh

26. How many new Post Office Passport Seva Kendras (POPSKs) has been launched by Government of India in June 2017?
a) 50 b) 149 c) 100 d) 500

27. Which is the country's first public transport system to reserve jobs for members of the third gender people in June 2017?
a) Kolkata Metro b) Hyderabad Metro
c) Kochi Metro d) Delhi Metro

28. Sardar Sarovar Dam is being built on which of the following rivers?
a) Tapi b) Krishna
c) Narmada d) Godavari

29. Which of the following states of India is poised to fortify its position as the "Tiger State of India" with major reserves indicating an increase in the tiger population as per the annual census completed recently?
a) Karnataka b) Assam
c) Gujarat d) Rajasthan

30. The Indian Space Research Organisation (ISRO) has progressed to the testing of subsystems in the development of a semi-cryogenic engine for rockets with heavier payload capacity. The semi-cryogenic engine uses a combination of which of the following as propellants?
a) Liquid oxygen (LOX)
b) Refined kerosene (Isrosene)
c) Solid lithium (SLM)
d) Both (a) and (b)

31. Who among the following won the doubles title in the $60,000 ITF women's tennis tournament in June 2017?
a) Prarthana Thombare and Kotomi Takahata
b) Prarthana Thombare and Natcharee Teerachodjiranon
c) Prarthana Thombare and Yu-Yun Li
d) Prarthana Thombare and Natasha Sengphrachanh

32. Right to Information Act reveals that the Election Commission of India had ordered registration of FIR against the Chief Minister and others for alleged electoral malpractices during the Dr. Radhakrishnan Nagar by-election of which of the following states?
a) Tamil Nadu b) West Bengal
c) Goa d) Karnataka

33. A Street in Thuruthi ward of Kasaragod municipality that was recently named 'Gaza', a reference to the disputed strip of land between which of the following countries?
a) Israel and Egypt b) Israel and Syria
c) Israel and Libya d) Israel and Jordon

34. Which among the following Palaces has becomes first Indian building to get trademark in June 2017?
a) Mysore Palace b) Taj Mahal Palace
c) Nizam Palace
d) Raja Maharanjith Singh Palace

35. The 106th Session of International Labour Conference (ILC) was held from 5-16th June 2017 in:
a) USA b) South Africa
c) Switzerland d) Norway

36. How many member countries are there in the Asian Infrastructure Investment Bank?
a) 80 b) 10 c) 50 d) 40

37. Reserve Bank of India said its internal advisory committee (IAC) had identified 12 accounts, which account for .... % of non-performing assets of the Indian banking system for immediate resolution under the Insolvency and Bankruptcy Code (IBC).
a) 30 b) 25 c) 20 d) 15

38. The 'Make in India' initiative unveiled by Prime Minister Narendra Modi in 2014, provided the supply side intervention(s) of which of the following?
a) FDI reforms
b) Ease of doing business
c) Scaling up physical infrastructure and competitive federalism
d) All of the above

39. Which among the following country's cricket team has won its maiden ICC Champion Trophy in June 2017?
a) India b) England
c) Pakistan d) South Africa

40. Who among the following won the Indonesia Open men's singles trophy in June 2017?
a) Sai Praneeth b) Son Wan Ho
c) Kidambi Srikanth d) Kazumasa Sakai

Key

1-a	10-d	19-b	28-c	37-b
2-c	11-c	20-c	29-a	38-d
3-b	12-c	21-b	30-d	39-c
4-d	13-c	22-c	31-a	40-c
5-c	14-d	23-b	32-a	
6-b	15-c	24-b	33-a	
7-c	16-d	25-a	34-b	
8-a	17-b	26-b	35-c	
9-d	18-c	27-c	36-a	

హాయ్! బుజ్జీ!!

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Puff = ఊదుట, ఉబ్బు
- కలహం = పోట్లాట

నవ్వుల జల్లులు!



శీను: అమ్మా! పక్కింటాంటీ ఏంటీ, కుర్చీ పట్టుకుని నీ వెనకే తిరుగుతోంది?
తల్లి: నేను కట్టుకున్నది ఆవిడ పట్టుచీరలే!

- **తోట తిరుపతిరావు,** విశాఖపట్నం



తల్లి: గోడను అలా భూతద్దం పెట్టి చూస్తున్నావేంటి?
బిట్టు: నువ్వే కదమ్మా గోడలకు చెవులుంటాయన్నావు. అందుకే వెతుకుతున్నా!

- **మంగళపల్లి కొమురయ్య,** తొర్రూరు

చిలిపి ప్రశ్న

పరుగులు ఎక్కడ తీస్తారు?

- **ఎం. నాగభూషణం,** మహబూబ్‌నగర్

లంచ్‌బాక్స్‌లు చూడండి... తినడం కుదరదండి!

స్కూలుకు పుస్తకాలతో పాటు తప్పకుండా తీసుకుపోయేదేంటి? ఒక్క నిమిషం ఆలోచించైనా టిఫిన్ బాక్స్ అని చెప్పేస్తాం. ఎందుకంటే అది కూడా మనం బడికి తీసుకుపోయే వాటిల్లో ముఖ్యమైంది. అందుకే ఇష్టమైన కార్టూన్‌పాత్రల బొమ్మలతో, రంగు రంగుల్లో మనకు నచ్చిన ఆకారాల్లో ఉన్న డబ్బాలను కొనుక్కుంటాం. సరేగానీ ఇదంతా ఇప్పుడెందుకు అనే సందేహం వచ్చిందా?

- రకరకాల భోజన డబ్బాలతో ఉందో ప్రదర్శనశాల. పేరు 'లంచ్‌బాక్స్ మ్యూజియం'. అతి పెద్దది కూడా. చూడాలంటే అమెరికా జార్జియాలోని కొలంబస్‌కు వెళ్లాల్సిందే.
- ఇందులో అడుగుపెట్టగానే ఒకటి కాదు రెండు కాదు వరుసల్లో పేర్చిన బోలెడు డబ్బాలు కనిపిస్తాయి. వీటి సంఖ్య దాదాపు 3,500. ప్లాస్టిక్, మెటల్ వంటి రకరకాల పదార్థాలతో చేసినవి ఇవన్నీ.
- అలెన్ ఉడాల్ అనే తాతయ్య సేకరించి పెట్టారీ డబ్బాలన్నింటినీ. 1990 నుంచి ఈ పని మొదలుపెట్టాడట. అలా ఆనాటి డబ్బాల నుంచి అంటే మన నాన్నలు బడికి తీసుకెళ్లిన వాటి నుంచి ఇప్పటి కొత్తరకం లంచ్‌బాక్స్‌ల వరకూ చూడొచ్చు.



మీకు తెలుసా?

- పనిచేసే దగ్గరకు డబ్బాలో భోజనం తీసుకెళ్లే పద్ధతి 200 సంవత్సరాల క్రితమే మొదలైంది.
- 1950 నుంచి 1970ల్లో టిఫిన్ - లంచ్ బాక్స్‌ల అలవాటు ఎక్కువగా పెరిగిందట. రకరకాల అలంకరణలతో మార్కెట్లోకి వచ్చాయట.

నీకో లక్ష్యం ఉండటమే కాదు, దాన్ని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాధించుకునేలా వ్యూహ నైపుణ్యం కూడా ఉండాలి

- **అబ్దుల్ కలాం**

ఎటు చదివినా ఒకటే!

BUSH SAW
SUNUNU SWASH
SUB.

ఐదు తేడాలు కనుక్కోండి



పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

Z	B	W	K	X	B	R	V	P	L	A	E	V	O	Z
J	P	R	A	J	V	U	O	E	Y	D	R	T	Q	T
P	C	A	L	E	C	N	A	D	U	O	U	B	G	Q
R	I	W	R	A	U	I	F	F	V	X	T	O	K	T
O	S	S	F	T	W	V	G	C	E	D	U	I	R	H
G	U	Q	D	Y	Y	E	A	D	K	A	F	K	E	P
R	M	A	C	N	G	R	O	C	O	L	L	E	G	E
A	L	Z	A	O	E	S	D	A	N	G	S	C	W	A
M	O	Y	R	W	S	I	O	Z	W	T	U	T	S	K
M	O	Q	D	K	N	T	R	B	O	N	C	X	Y	D
X	H	P	S	N	E	Y	H	F	G	R	C	E	S	F
W	C	H	E	N	O	I	T	A	R	B	E	L	E	C
N	S	R	K	V	A	S	G	I	F	T	S	C	U	A
A	B	I	B	G	D	X	C	W	W	R	S	P	K	P
W	A	W	A	R	D	S	S	P	E	C	I	A	L	E

SUCCESS, FUTURE, PROUD, PARTY, GIFT, DINNER, DANCE, GOWN, MUSIC, FRIENDS, CARDS, CELEBRATION, SPECIAL, COLLEGE

సరదా వాక్యాలు

కింది ఖాళీల్లో సరైన శరీర భాగాల పేర్లు రాస్తే వాక్యాలు అర్థవంతం అవుతాయి.

1. ☐☐ ప్రాణం తోకకు వచ్చింది.
2. ☐☐☐ వాసిలో ప్రమాదం తప్పింది.
3. ☐☐ మంచిదైతే ఊరు మంచిదవుతుంది.
4. ☐☐☐ చించుకుంటే కాళ్లమీద పడినట్లు
5. ☐☐ బంధం ఎంతో గొప్పది
6. ☐☐☐☐లో వైకుంఠం చూపించినట్లు
7. ☐☐☐కాలాక ఆకులుపట్టుకున్నా లాభం లేదు

- **ఆర్. టీనా శ్రీభవిష్య,** విజయనగరం

మంచు గడ్డలు మునగవెందుకు?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: మంచు గడ్డలు నీటిలో ఎందుకు మునగవు?

- **బి. రాజేశ్వర్,** పాన్కల్

జవాబు: ఏయే ద్రవాల్లో ఏయే పదార్థాలు మునుగుతాయో లేదా తేలుతాయో తెలిపే ప్లవన సూత్రాలు పాఠ్యపుస్తకాల్లో ఉన్నాయి. ఒక ద్రవపు సాంద్రత కన్నా అందులో పడిన వస్తువు సాంద్రత తక్కువైతే ఆ పదార్థం తేలుతుందని ఎక్కువైతే మునుగుతుందని, సమానమైతే మునగకుండా తేలకుండా మధ్యలో వేలాడుతుందని ఆ సూత్రాలు తెలుపుతాయి. నీటి సాంద్రతకన్నా మంచు గడ్డ సాంద్రత తక్కువ. అందువల్లే మంచు గడ్డలు నీటిపై తేలుతున్నాయి. ప్రకృతిరీత్యా ఈ ధర్మం ఉండటం వల్లే చాలా తక్కువ ఉష్ణోగ్రత ఉన్న ధ్రువ ప్రాంతాలు, చలి ప్రాంతాల్లో ఉన్న సముద్రపు నీటిపై మంచుగడ్డలు ఉన్నా, కింద ఉన్న నీరు ద్రవరూపంలో ఉండటం వల్ల జలచరాలు బతుకుతున్నాయి. మరో తమాషా ఏంటంటే పైన మంచు గడ్డల బరువు వల్ల కిందున్న నీరు గడ్డకట్టే లక్షణం ఇంకా తగ్గిపోయి ద్రవ రూపంలోనే ఉంటుంది.



- **ప్రొ॥ ఎ.రామచంద్రయ్య,** నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

ఒక్కటి చాలు

ఆధారాలతో తెలుగు పదాలు రాయండి

1. Mother ☐ త
2. Lid ☐ త
3. Donor ☐ త
4. Swim ☐ త
5. Grandfather ☐ త
6. Crab ☐ త
7. Pair ☐ త

జవాబులు: **చిలిపిప్రశ్న:** నేలపైన! **సరదా వాక్యాలు :** 1. తల 2. వెంట్రుక 3. నోరు 4. కడుపు 5. పేగు 6. అరచేతి 7. చేతులు **ఒక్కటి చాలు:** 1. మాత 2. మూత 3. దాత 4. ఈత 5. తాత 6. పీత 7. జత **ఐదు తేడాలు కనుక్కోండి:** ఎలుగు తోక, నోరు, పెంగ్విన్ కాలు, రెక్క, గొడుగు

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

పసిగుడ్డుతో ఆత్మహత్యకు యత్నించిన బాలింత

కాపాడిన పోలీసులు

కాజీపేట, న్యూస్‌టుడే: ఆరు రోజుల కొడుకును ఒక గుడ్డలో చుట్టుకొని కళ్లల్లో కన్నీటి నింపుకొని వడ్డేపల్లి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకోవడానికి వచ్చిన బాలింతను పోలీసులు కాపాడారు. సీఐ రమేష్‌కుమార్ కథనం ప్రకారం.. హన్మకొండ న్యూరాయపూర ప్రాంతానికి చెందిన నంగూనూరి ప్రియ(26) అదే ప్రాంతానికి చెందిన శ్రీధర్ అనే వ్యక్తిని ప్రేమ వివాహం చేసుకుంది. వివాహం జరిగినప్పటి నుంచి ప్రియను అత్త, భర్త వేధింపులకు గురి చేస్తున్నారు. అనేకసార్లు పెద్దవారికి ఈ విషయం చెప్పినా అత్తవారింటి వరుస మారలేదు. గర్భవతి అని కూడా చూడకుండా ఆమెను ఇబ్బందులకు గురి చేశారు. ఆరు రోజుల క్రితం ప్రియ పండంటి మగ బిడ్డను కన్నది. అయినా అత్తింటి వారు ఈమె మీద కరుణ చూపలేదు. బాలింత అని తెలిసి కూడా వేధిస్తున్నారు. ప్రేమ వివాహం కావడంతో తన వారికి చెప్పుకోలేక, తనకు అండగా ఉండే భర్త కూడా వేధించడంతో తట్టుకోలేక తనువు చాలించాలనుకుంది. గురువారం మధ్యాహ్నం వడ్డేపల్లి చెరువు కట్ట మీదకు చేరుకొని నీళ్లలో పసిగుడ్డుతో దిగుతుండటంతో పోలీసులు అనుమానించారు. కొందరు పూజలు చేసి చెరువు నీటిని పిల్లల మీద చల్లుతారు అనుకున్నారు. కానీ ఆమె ఇంకా లోతుకు వెళ్తుండంతో బ్లూకోర్ట్సుకు చెందిన అనిల్, సాంబరాజులు పరుగునా ఆమె వద్దకు వెళ్లి వెనక్కి తీసుకొచ్చారు. ఆమె తనను చావనివ్వమని ఏడుస్తుండటంతో సీఐ రమేష్‌కుమార్‌కు విషయాన్ని వివరించడంతో ఆయన మహిళా కానిస్టేబుళ్లను తీసుకొచ్చి ప్రియకు కౌన్సెలింగ్ ఇప్పించారు.



వడ్డేపల్లి చెరువు కట్ట మీదకు వచ్చిన బాలింతను కాపాడి పంపుతున్న కాజీపేట పోలీసులు

రేషన్‌బియ్యం దందా కొత్తపుంతలు


బియ్యం బస్తాలను గోదాములో నిల్వచేస్తున్న హమాలీలు

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే: రేషన్ బియ్యం అక్రమార్కులకు ఆదాయ వనరుగా మారింది. ఏకంగా ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచే నల్లబజార్‌కు బియ్యాన్ని తరలిస్తున్నారు. తొర్రూరులో సోమవారం పట్టుబడిన రేషన్ బియ్యం లారే దీనికి నిదర్శనం. డీఎస్‌వో, టాస్క్‌ఫోర్స్ అధికారులు సోమవారం గోదామును పరిశీలించి తేడాను గుర్తించారు. ఎస్పీ కోటిరెడ్డి సోమవారం సాయంత్రం తొర్రూరు పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి కేసు వివరాలను వెల్లడించారు. స్థానిక గోదాం ఇన్‌ఛార్జితోపాటు కొందరు వ్యాపారస్తుల హస్తముందనే ఊహాగానాలు వస్తున్నాయి. ప్రస్తుతం గోదాం ఇన్‌ఛార్జి గిరిబాబు పరారీలో ఉన్నాడు. గోదాము నుంచి తరలించిన బియ్యాన్ని తిరిగి గోదాముకు చేర్చారు. మంగళవారం పౌర సరఫరాలు, ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు తొర్రూరులోని పౌర సరఫరాల గోదామును తనిఖీ చేసి బియ్యం బస్తాల్లో తేడా వచ్చినట్లు గుర్తించారు. బుధ, గురువారాల్లో అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. బియ్యం అక్రమ రవాణాలో గోదాం ఇన్‌ఛార్జితో పాటు, వ్యాపారుల హస్తముందని అధికారులు నిర్ధారించారు. మరిపెడ పౌర సరఫరాల డీటీ నారాయణరెడ్డి మాట్లాడుతూ లారీలో తరలిస్తున్న 212.25 క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్‌చేసి గోదాముకు తరలించామన్నారు. వీటి విలువ రూ.3.60 లక్షలు ఉంటుందన్నారు. బియ్యం అక్రమ రవాణాలో కీలకంగా వ్యవహరించిన తొర్రూరు మండలంలోని మాటేడుకు చెందిన ఓ వ్యక్తిని బుధవారం స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.

వైద్యం వికటించి డిగ్రీ విద్యార్థిని మృతి

మృతదేహంతో ఆర్ఎంపీ ఇంటిముందు ఆందోళన


మృతదేహంతో ఆందోళన చేస్తున్న దృశ్యం

ధర్మారావుపేట(ఖానాపురం), న్యూస్‌టుడే: వైద్యంపై అవగాహన లేని ఆర్ఎంపీ చేసిన వైద్యంతో తల్లి దండ్రుల కళ్ల ముందే ఓ డిగ్రీ విద్యార్థిని మృతి చెందిన విషాద ఉదంతమిది. ఖానాపురం మండలం ధర్మారావుపేట శివారు బాల్‌తండాలో గురువారం ఈ ఘటన చోటుచేసుకుంది. మృతురాలి తండ్రి రాంసింగ్, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... బాల్‌తండాకు చెందిన ధారవత్ అరుణ(18) జ్వరం రావడంతో ఈనెల 7న ధర్మారావుపేటకు చెందిన ఆర్ఎంపీ కుమారస్వామి చికిత్స చేశాడు. మూడు గ్లూకోజ్ బాటిళ్లు, 5 ఇంజక్షన్లు, నాలుగు మాత్రలు మింగించాడని, ఆ తర్వాత కాసేపటికి అరుణ స్పృహ కోల్పోయింది. వెంటనే అదే గ్రామంలోని మరో సీనియర్ ఆర్ఎంపీ దగ్గరకు, నర్సంపేట, హన్మకొండల్లోని ప్రైవేట్ ఆసుపత్రులకు తీసుకెళ్లి చికిత్స చేయించే ప్రయత్నం చేశారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా గురువారం మృతి చెందింది. ఆర్ఎంపీ చేసిన వైద్యంతోనే తమ బిడ్డ మృతి చెందిందని కుటుంబ సభ్యులు ధర్మారావుపేటలోని ఆర్ఎంపీ కుమారస్వామి ఇంటి ముందు మృతదేహాన్ని ఉంచి ఆందోళనకు దిగారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై గురుస్వామి తన సిబ్బందితో అక్కడకు చేరుకొని చట్టప్రకారం చర్యలు తీసుకుంటానని హామీతో మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్లారు. చనిపోయిన అరుణ నర్సంపేట పట్టణంలోని ఓ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతోంది.


అరుణ (పాతచిత్రం)

షెడ్యూల్ కులాల అభివృద్ధికి సహకార సంఘాల ఏర్పాటు

మహబూబాబాద్, న్యూస్‌టుడే: షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలను ఏర్పాటు చేస్తుందని జిల్లా కలెక్టర్ ప్రీతిమీన పేర్కొన్నారు. గురువారం జిల్లా కో-ఆపరేటివ్ సొసైటీల రిజిస్ట్రేషన్ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కొత్తగా ఏర్పాటైన జిల్లాలో జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంఘం లిమిటెడ్ పేరుతో జిల్లా సహకార సంఘం కార్యాలయంలో సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ఛైర్‌పర్సన్‌గా పది మంది సభ్యులతో ఏర్పాటైన ఈ సంఘంలో ఉపాధి, అభివృద్ధి పథకాలను అమలు చేయనున్నట్లు ఆమె చెప్పారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఆర్.రాజు, జిల్లా ఉద్యానశాఖాధికారి సూర్యనారాయణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న ఎరువుల వేలం

ఖానాపురం, న్యూస్‌టుడే: అక్రమంగా అనుమతి లేకుండా విక్రయిస్తున్న ఎరువులకు గురువారం ఇన్‌ఛార్జి తహసీల్దారు రాజేశ్వర్‌రావు, ఇన్‌ఛార్జి ఏఓ దయాకర్ సమక్షంలో తహసీల్దారు కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించారు. ధర్మారావుపేటలో 25 రోజుల కిందట అనుమతి లేకుండా అమ్ముతున్న 107 బస్తాల యూరియా, 58 బస్తాల 20:20:0:13 ఎరువులను వ్యవసాయాధికారులు స్వాధీనం చేసుకొని సంయుక్త పాలనాధికారి హరిత ఆదేశానుసారం 6ఎ కింద కేసు నమోదు చేశారు. జేసీ ఆదేశానుసారం వేలం నిర్వహించారు. అధీకృత డీలర్ బాలాజీ ఎరువులు, పురుగుమందుల దుకాణదారుడు రూ.83042కు వేలం దక్కించుకున్నాడు. నగదును చలానా రూపంలో సంబంధిత అధికారులకు పంపనున్నట్లు ఇన్‌ఛార్జి ఏఓ దయాకర్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ నవీన్, ఏఈఓలు శ్యాం, సంతోష్ పాల్గొన్నారు.

నేటి చికెన్ ధరలు



కిలో వెల రూపాయలలో

	వెన్‌కాబ్	సుగుణ
ఫారం	77	78
హోల్‌సేల్	-	-
లైవ్ రిటైల్	91	93
డ్రెస్డ్ స్కిన్‌తో	127	135
స్కిన్‌లెస్	150	158

సుగుణ : 93479 48884, 93464 02116

వెన్‌కాబ్ : 98492 19870 న్యూస్‌టుడే, కాజీపేట

కలెక్టర్ ,ఎస్పీ కార్యాలయాల నిర్మాణాలు సత్వరమే చేపట్టాలి

మహబూబాబాద్, న్యూస్‌టుడే: నూతనంగా ఏర్పాటైన జిల్లా కేంద్రంలో కలెక్టర్, ఎస్పీ సమీకృత జిల్లా కార్యాలయాల భవన నిర్మాణాలను సత్వరమే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. గురువారం ఆయన హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. భూమి కేటాయింపుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పర్యవేక్షణ బాధ్యతలను ఆర్ అండ్‌బీ అధికారులకు అప్పగించాలని కోరారు. కార్యక్రమంలో కలెక్టర్ ప్రీతిమీన, ఎస్పీ కోటిరెడ్డి, జేసీ దామోదర్‌రెడ్డి, ఆర్డీవో జి.భాస్కరరావు పాల్గొన్నారు.

బియ్యం కస్టమ్ మిల్లింగ్ లక్ష్యాన్ని సాధించాలి

మహబూబాబాద్, న్యూస్‌టుడే: గత రబీ సీజన్‌లో మిగిలిన కస్టమ్ మిల్లింగ్ బియ్యం లక్ష్యాన్ని ఈ నెల చివరిలోగా సాధించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ సీవీ ఆనంద్ జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ-పాస్ విధానాన్ని అమలు పరిచేందుకు జిల్లాలో సెప్టెంబర్ 1 నుంచి శిక్షణా తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. దీపం పథకం అమలుకు నూతన మార్గదర్శకాలు రూపొందించామని వాటిని జాగ్రత్తగా అమలు చేయాలని కోరారు. ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి చౌక ధరల దుకాణాలకు తూకంలో తేడాలేకుండా సరకులను సరఫరా చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ దామోదర్‌రెడ్డి, డీఎస్‌వో లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ధనాభివృద్ధికి శ్రావణ శుక్రవారం రోజు ఏం చేయాలి? వాస్తు దోషాలను సులభంగా తొలగించుకోవడం ఎలా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: నువ్వే కావాలి (తరుణ్, రిచా).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘులు 'కాజూ మటర్ పన్నీర్', మీచేతి వంట 'బీట్‌రూట్ కుర్మా', 'గోబీ పుదీనా రైస్', జస్ట్ ఎ మినిట్ 'కొబ్బరి నువ్వుల బర్ఫీ' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: వీర (రిపీట్), 05-30: ఆడాళ్లా మజాకా! (హైదరాబాద్ - సఫిల్‌గూడ అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో...), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: కంప్లీట్ కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం..

ఈటీవీ ప్లస్

ఉదయం
11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం
12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 గీత...సుబ్రమణ్యం రిపీట్
01:15 ఎవడి గోల వాడిదే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పటాస్ పంచెస్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్ రిపీట్
09:00 పటాస్ రిపీట్
09:30 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
09:45 టాప్స్
10:00 గీత...సుబ్రమణ్యం
10:15 ఎవడి గోల వాడిదే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా.5:00 రా.11:00)
- ★ ఆయుష్ (ఉ.6:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా.10:30,11:30)
- ★ హెల్దీ & టేస్టీ – హెల్దీ డయాబెటిక్ (ఉ.7:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ - (ఉ.8:30, మ.1:00, సా.6:00, రా.8:30)
- ★ డా. ఈటీవీ – (ఉ.9:00, 11.00, మ.3:30, రా.7:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.9:30)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (ఉ. 10:00)
- ★ ఆరోగ్యమస్తు - (ఉ.10:30, మ.1:30, 3:00, రా.9:00)
- ★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
- ★ హోమియో - (మ.2:00, రా.7:00)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, సా.4:00, రా.9:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగగారి దొంగ పెళ్ళాం (కృష్ణ, విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: అమరజీవి(ఏన్నార్,జయప్రద), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అమ్మో ! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: చట్టం (రాంకీ, విజయశాంతి), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తపోతన (నాగయ్య), 10-00: సెకండ్ షో: అల్లుడుగారూ జిందాబాద్ (శోభన్‌బాబు).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – రాగి నువ్వుల కజ్జికాయలు & వామాకు నువ్వుల బజ్జీ, ఉ.9.30: పిండివంటలు, ప్రసాదాలు – నవరతన్ లడ్డు & గుమ్మడిపండు చలిమిడి, ఉ.10.00, రా.7:00: అతిథి – మీ ఇంటింటి నేస్తం, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హోమ్ మేడ్ సెరిలాక్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పీనట్ బట్టర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - గోధుమ ప్రసాదం & పూర్ణం బూరెలు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - నువ్వుల పప్పు చెక్కలు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – చంద్రకాంత గవ్వలు, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బంగాళదుంప పర్వల్ కూరగాయల వేపుడు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ గోబీ గార్లిక్, మ.1.00: వావ్ ఏమి రుచి (జర్మన్ క్యూసైన్) – కోకోనట్ కర్రీ ఫ్రైడ్ చికెన్ & స్టిర్ ఫ్రైడ్ వెజిటబుల్స్ ఇన్ కోకోనట్ మిల్క్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) మొక్కజొన్న పొట్లాలు, మ.1.45, రా.7.30: రోడ్ సైడ్ రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – చికెన్ స్ట్రిప్స్ (ఒవెన్ స్పెషల్), మ.2.30: చోటా షెఫ్ – శెనగపప్పు పాయసం, సా.5.15: స్నాక్స్ – గుమ్మడి బిల్లలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, కొల్హాపూర్, మహారాష్ట్ర, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ(రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ మహంకాళి దేవాలయం, తూప్రాన్, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

పచ్చందాలు

కోనసీమ కాదిది...మన ఓరుగల్లే



ఇటీవల కురిసన వర్షాలకు వరంగల్ మహానగరం పచ్చదనంతో కళకళలాడుతోంది. త్రిగనరిలో ఎటు చూసినా పచ్చందాలు కనిపిస్తున్నాయి. ఫొటోలు: సంపత్



పచ్చని తివాచి పరిచినట్లు.. నిట్ పరిసరాలు..

సినిమా, మీడియా, డిజిటల్ రంగాలలో ఆర్.కె.యు కోర్సులు



- రామోజీ ఫిల్మ్‌సిటీలో శిక్షణ
- ఆసక్తి గల విద్యార్థులకు 12న కౌన్సెలింగ్

సినిమా, వినోద మాధ్యమంలో స్థిరపడాలనే ఆకాంక్ష ఉన్న యువతకు **'రామోజీ క్రియాన్ యూనివర్స్' (ఆర్.కె.యు)** సువర్ణావకాశం కల్పిస్తోంది. ఫిల్మ్, మీడియా, డిజైనింగ్ మరియు హాస్పిటాలిటీ వంటి కోర్సులను తీసుకొచ్చింది.

కోర్సు: కోర్సులో భాగంగా కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, డిజిటల్ ఫిల్మ్‌మేకింగ్, ఎడిటింగ్, యాక్టింగ్, సినిమాటోగ్రఫీ, విజువల్ కమ్యూనికేషన్, ఫొటోగ్రఫీ, సౌండ్ డిజైన్, ప్రొడక్షన్, ప్రోగ్రామింగ్, యాంకరింగ్, కంటెంట్ డవలప్‌మెంట్, డిజిటల్ అండ్ సోషల్ మీడియా, వర్చువల్ రియాలిటీ, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్ వంటి కోర్సులకు బోధన మరియు అసైన్‌మెంట్స్ ద్వారా నిపుణులుగా తీర్చిదిద్దుతారు. వీటితోపాటు థియరీ, ప్రాక్టికల్స్ కూడా ఉంటాయి. ఆధునిక సాంకేతిక పరికరాలు విద్యార్థులకు అందుబాటులో ఉంచుతారు. అనుభవజ్ఞులైన అధ్యాపకుల పర్యవేక్షణలో ఉంటారు. ఈ కోర్సుతోపాటు 2 నెలల ఇంటర్న్‌షిప్ మరియు ఉపాధి అవకాశాలు. ఆసక్తి కలిగిన వారు ఇతర వివరాలకు ఉచిత కౌన్సెలింగ్‌కు హాజరుకావచ్చు. మరిన్ని వివరాలకు 88855 55442, 7799342530 నెంబరులో సంప్రదించవచ్చు.

కౌన్సెలింగ్

స్థలం	తేదీ, సమయం
హోటల్ హరిత కాకతీయ హన్మకొండ	12-08-2017 సాయంత్రం 4 గం. నుంచి రాత్రి 10 గం. వరకు

నేత్ర పర్వంగా కుంకుమార్చన

✻ భక్త జనసందోహంగా మారిన మడికొండ బొడ్రాయి ప్రాంగణం



మడికొండ, న్యూస్‌టుడే: బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా వరంగల్ అర్బన్ జిల్లా మడికొండ పంచాయతీ ఆవరణలో గురువారం సామూహిక కుంకుమార్చనను నిర్వహించారు. ఉదయం 8.30గంటలకు ప్రారంభమైన కుంకుమార్చన మధ్యాహ్నం 3.30గంటల పాటు నిర్విరామంగా సాగింది. దేశ గురువు విజయభాస్కర్‌రెడ్డి నేతృత్వంలో 15 మంది వేద పండితులు పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు కుంకుమార్చనలో పాల్గొన్నారు. ఎనిమిది గంటల పాటు సాగిన పూజలతో స్థానికంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మడికొండ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, ఎస్సై మధుప్రసాద్‌తోపాటు బొడ్రాయి ఉత్సవ వలంటర్లు, స్వచ్ఛంద సంస్థలు వేడుకల్లో భక్తులకు సౌకర్యాలు కల్పించారు. అనంతరం దేవతలను అవాహనం చేస్తూ మహాలక్ష్మి, భూలక్ష్మి, బొడ్రాయిలకు పూజలు చేశారు. విగ్రహ ప్రతిష్ఠ వేడుకలో చివరి ఘట్టం బొడ్రాయి ప్రతిష్ఠకు ధాన్యాధివాసం, జలాధివాసం నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్సవాలను రాష్ట్ర బ్రాహ్మణ అర్చక సమాఖ్య నాయకుడు జగన్మోహన్‌శర్మ సందర్శించి ధార్మికోపన్యాసం చేశారు. ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కార్పొరేటర్లు జోరిక రమేశ్, తొట్ల రాజుయాదవ్, లింగం మౌనికరెడ్డి, జక్కుల రమాదేవియాదవ్, బొడ్రాయి కమిటీ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్, కన్వీనర్లు పల్లపు రాజేందర్, బైరి కొము రయ్య, పొనగొటి వెంకటరావు, కుర్ల మోహన్, దువ్వ నవీన్, నవీన్‌యాదవ్, బందెల వీరన్న, నామిని రాంమోహన్, రాము, వస్కుల నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రతిష్ఠ మహోత్సవాలు

గురువారం రాత్రి జలాధివాసం, ధాన్యాధివాసం చేసి శుక్రవారం వేకువజాము 5గంటలకు ఎస్సీకాలనీలో పోతరాజు విగ్రహ ప్రతిష్ఠ, 9గంటలకు పంచాయతీ ఆవరణలో బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవం ఉంటుందని దేశ గురువు విజయభాస్కర్‌రెడ్డి, పండితులు విష్ణుశర్మ, నవీన్, ప్రసాద్ తెలిపారు. ఆడబిడ్డలు శుక్రవారం ఉదయం వరకు బొడ్రాయికి జలాభిషేకాలు నిర్వహించవచ్చని తెలిపారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల తర్వాత సుమారు రెండు గంటలపాటు గ్రామ 'అష్టదిగ్బంధనం' కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా పోలిమేరల వద్ద వలంటరీలు, ప్రజలు స్వచ్ఛందంగా కాపలా ఉండి లోపలి వారిని బయటకు, బయటి వారిని లోపలికి రాకుండా చూడాలని సూచించారు. అదే రోజు రాత్రి బొడ్రాయి వద్ద, పోతరాజు వద్ద బలిహరణం ఉంటుందని, శనివారం బొనాల సమర్పణతో ఉత్సవాలు చివరి దశకు చేరుకుంటాయని తెలిపారు.



సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

ఇది కలెక్టరేటే...!

పట్టణంలో పందుల సంచారం అధికమైంది. వీధుల్లో స్వైరవిహారం చేస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కల్గిస్తున్నాయి. సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిన మున్సిపాల్టీ పట్టించుకోవడం లేదు. వీధుల్లో మాట అటుంచితే ఏకంగా కలెక్టరేట్ ఆవరణలోనే పందులు నిత్యం సంచరిస్తూ సందర్శకులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. కలెక్టరేట్ ఆవరణలోనే మున్సిపల్ కార్యాలయం సైతం ఉంది. కలెక్టరేట్‌లోనే ఇలా ఉంటే వీధుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని స్థానికులు చెబుతున్నారు



- జనగామ అర్బన్, న్యూస్‌టుడే